నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
శుక్రవారం 19 మే 2023



అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలకేంద్రానికి చెందిన కరూర్ బాలమ్మ(60), రాజాపూర్ మండల పరిధిలోని కల్లేపల్లి గ్రామ పంచాయతీలోని బచ్చిరెడ్డి కుంటాతండాలో కాత్రవత్ వాల్య(95) మృతి చెందారు. అంత్యక్రియలకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయం బీఆర్ఎస్‌పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అందించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ హన్మగళ్ల నర్సింహులు, వార్డు సభ్యురాలు అవంచ రాములమ్మ, పార్టీ వైస్ ప్రెసిడెంట్ రాచమల్ల యాదగిరి, నాయకులు శ్రీకృష్ణ, విజయ్ కుమార్, సలీం, నజీమ్ గ్రామస్తులు, ఎంపీటీసీ రఘునందన్, నాయకులు బిచ్చు నాయక్, సర్పంచ్ కవిత రాంగోపాల్, చందర్ నాయక్, బండ శ్రీను, జన్యా హాథీరాం, వెంకటేష్, తాండవాసులు, తదితరులు పాల్గొన్నారు.



సమస్యల వలయంలో 'బొల్లారం'

- ఏడో వార్డులో మిషన్ భగీరథ పైప్ లైన్ కనెక్షన్ లేవు
- అధికారుల పర్యవేక్షణ లోపం: గ్రామస్తులు
- ప్రమాదకంగా విద్యుత్ తీగలు
- పట్టించుకొని పాలకులు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా చేసుకొని గ్రామపంచాయతీలో పరిసరాల పరిశుభ్రత పచ్చదనంతో ఉండాలని లక్ష్యంతో గ్రామాలకు నిధులు కేటాయిస్తున్న అధికారుల పర్యవేక్షణ లోపంతో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగటం లేదని విమర్శలు వస్తున్నాయి.

నవతెలంగాణ- వీపనగండ్ల

వీపనగండ్ల మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో రోడ్లమీద మురుగునీరు, తాగునీటి పైప్లైన్ లీకేజీలు, వాటర్ ట్యాంకుల పరిశుభ్రత లోపించడం, గేటు వాళ్ల లీకేజీ అసంపూర్తి మిషన్ భగీరథ పనులు ఇల్లు లేక గుడిసెల్లోనే నివసిస్తూ అనేక సమస్యలతో గ్రామస్తులు కొట్టుమిట్టాడుతున్నారు. గ్రామంలో సుమారు 3వేల మంది ఓటర్లు ఉన్నారు. ఏడో వార్డులో మిషన్ భగీరథ పైప్ లైన్ కనెక్షన్ ఇవ్వకపోవడం ఇండ్ల ముందు పైపులకు నల్లాలు ఏర్పాటు చేయకపోవడం విడ్డురంగా ఉంది. కాలనీకి నీటి ఎద్దడి నెలకొంటుంది. మంగళగిరిలో ఉన్న వాటర్ ట్యాంక్ అపరిశుభ్రంగా ఉండడం కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లకపోవడం, బస్టాండ్ సమీపంలో పైప్ లైన్ లీకేజీ తాగునీరు కలుషిత అవుతోంది. ఎస్సీ కాలనీలో గేటు వరల్డ్ సరిగా లేక నీళ్ల నీళ్ల కలుషితం అవుతున్నా ఎస్సీ కాలనీ కూడా కాలనీ వాసులకు తాగునీరు సరిగా నిద్ర లేదు ఒకటి, రెండు ,మూడు వార్డుల్లో అక్కడక్కడ లీకేజీలు కావడం జరుగుతుందని కాలనీవాసులు పేర్కొంటున్నారు. ఏడో వార్డులో నిరంతరం మురికి నీటిలో రోజు నడవాల్సి వస్తుందని, దీంతో కాలనీ వాళ్ల ఈగలు దోమలు వ్యాప్తి చెంది అనారోగ్యాలకు గురి కావడం జరుగుతుందని కాలనీవాసులు తెలిపారు. చదువు బాలయ్య ఇంటి మీద విద్యుత్ తీగలు ఉండడంవల్ల ప్రమాదం పొంచి ఉన్నది. ఇప్పటికి అధికారులు విద్యుత్ సరి చేయడం లేదు. ఎస్సీ కాలనీలో చేతికంది ఎత్తులో విద్యుత్ తీగలు వేలాడు తున్నాయి. గ్రామంలో నెలకొన్న సమస్యలపై అనేకసార్లు సర్పంచుకు అధికారుల దృష్టికి కోవడం లేదని వార్డు సభ్యులు ఆరోపిస్తున్నారు. గతంలో అపరిశుభ్రత వల్ల డెంగీ ,మలేరియా విష జ్వరాలు బారిన పడి చనిపోయిన సంఘటన లున్నాయి. అధికార యంత్రాంగం సమస్యలో వచ్చి సమస్యలో వచ్చి తీవ్రత అయినప్పుడు మాత్రమే హడావిడి చేస్తారు. మిగతా సమయంలో గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడానికి ముందస్తు చర్యలు చేపట్టడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గత గత సంవత్సరం హడావిడిగా సిసి రోడ్లు వేశారు వాటిని నాణ్యత ప్రమాణం పాటించకుండా వేయడం వల్ల అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల వేసిన రోడ్లు కంకర తేలి పాడైపోవడం జరిగింది. ఈ విషయంపై పంచాయతీరాజ్ ఏఈ కి గ్రామస్తులు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి రోడ్లు వేస్తున్న ఏడాదికే ప్రజాధనం దుర్వినియోగం అవుతుంటే చూసి చూడనట్లుగా మామూలుగా అలవాటు పడి అధికారులు వివరించడం జరుగుతుందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామంలో సుమారు 15 మంది దాకా ఒంటరి, వద్ధాప్య, వితంతువు పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారు గ్రామంలో సెంటు భూమిలేని వారు 20 మంది నిరుపేదలు కూలి పని చేసుకొని జీవనం సాగిస్తున్న వారు ఉన్నారు 30 మంది పూరి గుడిసెల్లో ఒకటి రెండు కుటుంబాలు జీవనం కొనసాగించడం జరుగుతుంది. ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పుడు మంజూరు చేస్తుందని ఆశతో ఎదురు చూడడం జరుగుతుంది. సమీపంలో పెద్ద చెరువు ఉండడంతో చెరువు లోనుంచి విషసర్పాలు కాలనీలోకి సంచరిస్తున్నాయని, అదేవిధంగా పక్కల ఉన్న ఇండ్లలో ఉన్న చిన్నారులు పిల్లలు చెరువులో వెళ్తారనే భయంతో ఉండడం జరుగుతుందన అలా వెళ్లకుండా రక్షణ గోడ నిర్మించాలని కాలనీవాసులు పేర్కొంటున్నారు. బస్టాండ్ నుంచి కొర్లకుంట వెళ్లే దారిలో రోడ్డు పక్కల రెండు మినీ వాటర్ ట్యాంకులు ఉన్న వాటికి నీటికనెక్షన్ ఇవ్వకపోవడంతో దిష్టిబొమ్మలా దర్శనమిస్తున్నాయని కాలనీవాసులు పేర్కొంటున్నారు. ఏడోవార్డు సమీపంలో మూగజీవాలకు, పశువులకు దాహార్తి నీ తీర్చేందుకు నీటి తొట్టి నిర్మించి వదిలేశారు దాంట్లో నీరు నింపడం లేదు అని కాలనీవాసులు పేర్కొంటున్నారు. భగీరథ పైప్లైన్ కనెక్షన్ ఇచ్చి నల్లాలు ఏర్పాటు చేయాలని గ్రామంలో నెలకొన్న సమస్యలు మండల స్థాయిలో అధికార యంత్రాంగం పరిష్కరించకుంటే కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామని గ్రామస్తులు తెలిపారు.



రోడ్డుమీద పారుతున్న మురికి నీరు

అధికారుల పర్యవేక్షణ లోపం

గత సంవత్సర వేసిన సీసీ రోడ్లు పూర్తిగా దెబ్బతిని కంకర తేలిపోవడం జరిగింది. తమ కాలనీలో గత సంవత్సరం లక్షల రూపాయలు ఖర్చు చేసి సీసీ రోడ్లు వేస్తే సీసీ రోడ్లు మూడు నాలుగు ముచ్చటగా మారిపోయింది. సీసీ రోడ్ల నిర్మాణ సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడం వల్లనే ప్రజాదానం దుర్వినియోగం అవుతుంది

రంగస్వామి బొల్లారం గ్రామం



సమస్యల పరిష్కారానికి కృషి

గ్రామంలో నెలకొన్న మౌలిక సమస్యలు సంబంధిత శాఖ అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తాం

కథలప్ప, ఎంపీడీవో

పూరి గుడిసెలో నివాసం ఉంటున్నాం

వార్డులో నెలకొన్న సమస్యల గురించి గ్రామ సభలో అధికారుల దృష్టికి సర్పంచి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం లేదని కాలనీవాసుల తీసుకువెళ్లి కలెక్టరుకు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నాడు.

తిరుపతయ్య 7 వార్డు నెంబర్

గ్రామ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.

బొల్లారం గ్రామంలో కనీస మౌలిక సమస్యలు పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలు అధికార యంత్రాంగం పూర్తిగా వైఫల్యం చెందింది భగీరత పనులు అసంపూర్తిగా చేయడంతో నీటి సమస్య తీవ్రంగా ఉంది గ్రామ సమస్యలపై జిల్లా అధికారులు స్పందించి పరిష్కరించాలి.

వి. కృష్ణయ్య
వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు

గ్రామంలో వివాదాల వల్ల నల్ల కనెక్షన్ ఇవ్వలేకపోయాం.

గ్రామంలో మిషన్ భగీరథ కనెక్షన్ నల్లాల ఏర్పాటు కోసం కొంత ఆలస్యం జరిగింది. గ్రామంలో కొంత వివాదం ఉండడం వల్ల పనులు చేపట్టలేదు. మూడు రోజుల్లో సమస్య పరిష్కరించి నల్లాల ఏర్పాటు చేసి తాగునీటి అందించేందుకు కృషి చేస్తాం.

ఉదయ్ కుమార్ ఆర్డబ్ల్యూఎస్, ఏఈ

ఈర్ల నరసింహ మృతి బడుగు బలహీన వర్గాలకు తీరని లోటు: సీపీఐ(ఎం)

మహబూబ్ నగర్ : ఈర్ల నరసింహ మృతి బడుగు బలహీన వర్గాలకు తీరని లోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. రాములు, సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు రాంరెడ్డి ,కిల్లే గోపాల్ ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి అన్నారు. బుధవారం రాత్రి ఆయన స్వగ్రామము బిజినపల్లి మండలం వెల్గొండ గ్రామంలో ఈర్ల నరసింహ భౌతికాయంపై పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరసింహా విద్యార్థి దశలో నే అభ్యుదయ భావాలతో, భూస్వామ్య భావజాలానికి వ్యతిరేకంగా కష్టజీవుల కోసం ఎర్రజెండా చేతబట్టి పేదల తరపున అనేక పోరాటాలు నిర్వహించారని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల కోసం బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఆధిపత్య భావజాలానికి వ్యతిరేకంగా అనేక పోరాటాల్లో సిపిఎం, సిపిఐ కలిసి పోరాటాలు నిర్వహించామన్నారు. ఆయన బుధవారం రోజు ఉదయం హైదరాబాదులోని హాస్పిటల్‌లో గుండెపోటుతో మరణించడం బాధాకరమైన విషయన్నారు.ఆయన భౌతికాయంపై పుష్పమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు బంధుమిత్రులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఆయన మరణం బడుగు బలహీన వర్గాలకు కష్టజీవులకు తీవ్రమైన లోటు అన్నారు.

బ్రీజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలి



మహబూబ్ నగర్ : బాలుర కళాశాల ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో మల్లయోధుల పోరాటానికి సంఘీభావంగా నిరసన ప్రదర్శన ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ,సిఐటియూ జిల్లా సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ నాయకులు రాంరెడ్డి, జిల్లా కన్వీనర్ కురుమూర్తి లు మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా ఢిల్లీలోని జంతర్మంతర్ దగ్గర మహిళా రెజ్లర్లు పై లైంగిక వేధింపుల కు పాల్పడిన బ్రెజ్ భూషణ్ ను అరెస్టు చేయాలని, పోరాడుతున్న వారిపై ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడడం మానుకోవాలని హితవు పలికారు.బీజేపీ ఎంపీ అభినవ కీచకుడు అయినా బ్రిడ్జిభూషణ్ మహిళా రెజ్లర్ల పైన అనేకసార్లు లైంగిక దాడులకు పాల్పడ్డారని తెలిపారు. తిరగబడిన రెజ్లర్లపై కక్ష సాధింపు చర్యలకు ,అనైతిక చర్యలకు పాల్పడుతున్నాడని ఆయనను ప్రభుత్వం ఎందుకు ఎంపీ నుండి వెనక్కి తీసుకోదని, అధ్యక్షుడు గా పదవి నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే బ్రిడ్జిభూషణ్ అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో టీపీఎస్కే జిల్లా కన్వీనర్ వీ కురుమూర్తి, సిఐటీయూ పట్టణ నాయకులు రాజ్ కుమార్ ,సిఐటియు నాయకులు మంజుల భీమయ్య ,మొగులయ్య ధర్మానాయక్ ,వైశ్యా బేగం సిఐటియు సీనియర్ నాయకులు ఆర్ రామ్ రెడ్డి ,డివైఎఫ్ఐ నాయకులు భాను ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మినరల్ వాటర్ ఏర్పాటు

నవ తెలంగాణ- ఆత్మకూరు

అమర చింత పట్టణంలో దేశాయ్ ప్రకాష్ రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం నందు ఓ ఆర్ ఎస్ తో కలిపిన మినరల్ వాటర్ తాగునీటిని ప్రజలకు ఉచితంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సేవాసమితి అధ్యక్షులు సయ్యద్ కలం పాషా మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండి వస్తున్న ప్రజలకు బాటసారులకు వేసవి కాలం చలివేంద్రం ఏర్పాటు చేయడమైనదన్నారు. దీనిని మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయి ప్రకాష్ రెడ్డి గారి సూచన మేరకు గత 12 సంవత్సరాలుగా అమర చింత లోని యూనియన్ బ్యాంక్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్దార్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

సర్వర్ పనిచేయక ఖాతాదారులకు అవస్థలు



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్యాంక్ నందు గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకు బ్యాంకు కంప్యూటర్లు పనిచేయకపోవడంతో బ్యాంకు వారు తాత్కాలికంగా సాంకేతిక సమస్యలతో కంప్యూటర్లు పనిచేయడం లేదని బోర్డు రాసి పెట్టారు. దీనితో ఖాతాదారులు వివిధ గ్రామాల నుండి వచ్చిన సాయంత్రం వరకు ఎదురుచూసి వెను తిరిగారు.కావున సంబంధిత అధికారులు చొరవ తీసుకుని సక్రమంగా నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

20న ధర్నాను జయప్రదం చేయాలి



ఆత్మకూరు : ఈనెల 20వ తేదీన వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాల యం ముందుర ధర్నా కార్యక్రమం ఉంటు ందని తెలంగాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. విజయ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. పనిచేసిన ఉపాధి కూలీలకు ఏడువారాల కూలీ డబ్బులు ఇవ్వాలని, కొత్త గ్రామపంచాయతీలకు పనిచేస్తున్న సీనియర్ మెట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా తీసుకోవాలని ,వేసవి అలవెన్సు మరియు మంచినీరు, పనిముట్లకు డబ్బులు ఇవ్వాలని ,పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని కోరారు.పని దినాలు 200 రోజులకు పెంచాలని, ఈ సమస్యలు పరిష్కారం కోసం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఈ నెల 20, న ఉదయం 11 గంటలకు ధర్నా కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్. వెంకట్రాములు వస్తున్నారు. కావున జిల్లా నలుమూలల నుండి ఉపాధి కూలీలు, సీనియర్ మెట్లు తరలిరావాలని పేర్కొన్నారు.

పారిశుద్ధ పనులు చేపట్టాలి

నవతెలంగాణ -వీపనగండ్ల

గ్రామాల్లో పారిశుద్ధ పనులు చేపట్టి పరిసరాల పరిశుభ్రత ఉండేటట్లు చూడాలని మండల స్పెషల్ అధికారి సుధాకర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అన్ని శానిటేషన్ స్పెషల్ డ్రై కార్యక్రమంలో ఒక భాగంగా తూముకుంటలో చేపడుతున్న పరిశుద్ధ పనుల్లో ఆయన పరిశీలన చేశారు గ్రామంలో ఓల్డ్ ఎస్సీ కాలనీలో జెసీబీ సాయంతో కంప చెట్లను మరియు పిచ్చి మొక్కలను తొలగించడం జరిగిందని పేర్కొన్నారు. డ్రైనేజీ లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని కూడా తొలగించి మురికి నీరు ప్రవహించే విధంగా చేయాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు. మురికి కాల్వ చివరన కమ్యూనిటీ సోకు ఫీట్లు నిర్మించాలని ఆదేశించారు. అనంతరం జూరాల కాల్వలో పడుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కథలప్ప తుంకుంట గ్రామ సర్పంచ్ మానస మౌలాలి, పంచాయతీ కార్యదర్శి వహీద్, సంగినేనిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు

వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని పెద్ద రేవల్లి,చిన్న రేవల్లి,మొదం పల్లి,మోతి ఘనపూర్,హేమాజీ పూర్గ్రామాల లో జీసీసీ చైర్మన్ వాల్యా నాయక్ ,ఉమ్మడి బాలానగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నేనావత్ రజిని జగన్ నాయక్ గురువారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రజిని మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణ రాష్ట్రంలో మన రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ప్రతీ ధాన్యపు గింజను కొనుగోలు చేస్తుందన్నారు.ఉమ్మడి బాలానగర్ మండల రైతు లకి వరి కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమం లో బాలానగర్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కమ్మధనం గోపాల్ రెడ్డి,చిన్న రేవల్లి సర్పంచ్ లక్ష్మి చంద్ర మౌళి,పెద్ద రేవల్లి సర్పంచ్ నర్మదా లింగారెడ్డి,పెద్ద రేవల్లి ఎంపీటీసీ రేష్మా మల్లేష్,మోతి ఘనపూర్ సర్పంచ్ మాలతి యాదిరెడ్డి,మోతి ఘనపూర్ ఎంపీటీసీ మనోజ్ఞ ప్రతాప్ రెడ్డి,తిరుమల గిరి సర్పంచ్ వెంకట్రాములు,మొదం పల్లి సువర్ణ గురుపాదం,ఇంచార్జ్ సర్పంచ్ నగేష్, ఏఎంసి డైరెక్టర్స్ మోహన్ రెడ్డి,సభావత్ కిషన్ నాయక్,మనోహర్ రెడ్డి,కాగుల నర్సింలు బాలానగర్ మండల రాష్ట్ర టిఆర్ఎస్ పార్టీ గిరిజన నాయకులు జర్పుల లక్ష్మణ్ నాయక్ ,జర్పుల లక్ష్మణ్ నాయక్ మాజీ ఏఎంసి డైరెక్టర్ సూదిని శివానంద్ రెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ వెంకట్రాములు గౌడ్,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్,చిన్న రేవల్లి ఉప సర్పంచ్ దండు కృష్ణయ్య, కోయిల్ కుంట వాల్యా నాయక్,నాగరాజు,చిన్న రేవల్లి ఏపిఎం నాగరాజు, పెద్దరెవల్లి సుష్మిత,మోతి ఘనపూర్ ప్రత్యూష, వ్యవసాయ శాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి, నసీర్,మొదంపల్లి వార్డు మెంబర్ స్వామి,ఆయా గ్రామాల పంచాయితీ సెక్రటరీలు, పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

సంత స్థలం కు శాశ్వత పరిష్కారం

- 16ఎకరాలకు హద్దుల కేటాయింపు

నవతెలంగాణ- పెబ్బేరు

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సహకారంతో సంత సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి అన్నారు. గురువారం సర్వే చేయించి హద్దులు వేసినట్లు ఆమె తెలిపారు. ఉమ్మడి జిల్లాలోనే అతిపెద్ద సంత పెబ్బేరు సంత విషయంలో జరుగుతున్న వివిధ దుష్ప్రచారాలు నేపథ్యంలో ఇట్టి దుష్ప్రచారాలకు సమాధానం ఇస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సహకారం మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆదేశాలతో మున్సిపల్ చైర్-పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ ఆధ్వర్యంలో ఆర్డీవో పద్మావతి ఎమ్మార్వో అబ్రహం లింకన్ సంత స్థలాన్ని పునఃపరిశీలన చేసి అధికారకంగా సంతకు సంబంధించిన 16 ఎకరాల స్థలాన్ని సంత నిర్వహించుట కొరకు కేటాయించడం జరిగింది. కార్యక్రమంలో వైస్-చైర్మన్ కర్రెస్వామి కమిషనర్ ఆదిశేషు,కౌన్సిలర్ సువర్ణ వెంకట్రాములు,గోపిబాబు, రామకృష్ణ,చిన్న ఎల్లారెడ్డి,ఎల్లస్వామి,పట్టణ నాయకులు మేకల ఎల్లయ్య,మహేందర్ గౌడ్ ,సత్యనారాయణ ,వేణు యాదవ్,గోల్డ్ బాలస్వామి,బలరాం, సంబు రాము తదితరులు పాల్గొన్నారు.



మెడికల్ హబ్ గా మహబూబ్ నగర్

- సూపర్ స్పెషాలిటీ వైద్యం స్థానికంగానే అందిస్తాం
- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
- మంత్రి శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఏదైనా అత్యవసర వైద్యం అవసరమైతే హైదరాబాద్ పరిగెత్తాల్సిన దుస్థితి నుంచి సీఎం కేసీఆర్ సహకారంతో నేడు స్థానికంగానే అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి వచ్చేలా చేశామని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, సాంస్కృతిక యువజన సర్వీసులు, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఒకప్పుడు వైద్యం కోసం అవస్థలు పడిన దశ నుంచి నేడు మహబూబ్ నగర్ ను మెడికల్ హబ్ గా మార్చుకునే స్థాయికి ఎదగామని ఆయన అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కొత్త కలెక్టరేట్ ఎదురుగా ఉన్న మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు ఓ కార్యక్రమంలో 32 మందికి రూ. 22,21,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగించారు.. తెలంగాణ ఏర్పాటుకు ముందు మహబూబ్ నగర్ అంటే ఎవరు పట్టించుకునే పరిస్థితి ఉండేది కాదని... రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆ పరిస్థితి పూర్తిగా మార్చి వేశామన్నారు. కరోనా సమయంలో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా మన జనరల్ హాస్పిటల్లో ఆక్సిజన్ ఉత్పత్తి చేసే విధంగా ప్లాంటు, నిల్వ చేసే విధంగా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఐసీయూ పడకలు, అత్యవసర సేవల్తో కరోనా రోగులకు అద్భుతమైన వైద్యం అందించినట్లు మంత్రి గుర్తు చేశారు. అన్ని రకాల వైద్య సేవలకు జనరల్ హాస్పిటల్ కేరాఫ్ అడ్రస్ గా మారిందన్నారు. టీ హబ్ ద్వారా 50కి పైగా వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కేంద్రంలో వైద్య సేవలు గతంలో ఎట్లుండేవో ప్రస్తుతం ఏ స్థాయిలో అభివృద్ధి చెందాయో ప్రజలు ఒకసారి జ్ఞప్తికి తెచ్చు కోవాలని కోరారు. క్యాన్సర్, గుండె మార్పిడి చికిత్స లు కూడా...ప్రస్తుతం రూ. 500 కోట్లతో పాత కలెక్టరేట్ ఆవరణలో నిర్మిస్తున్న 1000 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో క్యాన్సర్ స్క్రీనింగ్, గుండె మార్పిడి చికిత్సలు తదితర అత్యధిక వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయన్నారు. నిమ్స్, ఉస్మానియా, గాంధీ హాస్పిటల్ తరహా వైద్య సేవలు స్థానికంగానే అందుతాయని మంత్రి తెలిపారు. పేదల కోసం నిరంతరం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూనే ఉంటామని మంత్రి పేర్కొన్నారు. ప్రైవేటు హాస్పిటళ్లలో వైద్యం చేయించుకున్న వారికి కూడా పెద్ద ఎత్తున సీఎంఆర్ఎస్ మరియు ఎల్ఓసి లను అందజేస్తూ ఆర్థికంగా అండగా ఉంటున్నామని తెలిపారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా అర్ధరాత్రి అయినా అపరాత్రి అయినా అండగా ఉంటామని స్పష్టం చేశారు. అత్యవసర వైద్యం అవసరమైనప్పుడు నేరుగా తనను కలిసినా, స్థానిక ప్రజా ప్రతినిధులను కలిసిన వైద్య పరంగా ఆదుకుంటామని వివరించారు.

మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభం



నవతెలంగాణ -హన్వాడ

మండలంలో రాష్ట్ర మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ గురువారం వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. యారోనిపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ భవనము రేఖం కొండ దేవాలయం దగ్గర కిచెన్ షెడ్ నిమోక్షం గ్రామంలో నూతనంగా నిర్మించిన బ్రిడ్జిలు ప్రారంభించారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులు" మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను మరియు రాష్ట్ర మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్ మండలంలో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి సుమారు 50 మంది యువకులు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు .ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు కర్నాకర్ గౌడ్ రైతుబంధు సమితి డైరెక్టర్ కొండ లక్ష్మయ్య కృష్ణయ్య గౌడ్ స్థానిక సర్పంచ్ రేవతి సత్యం ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై జీలగ విత్తనాల పంపిణీ...

నవ తెలంగాణ -ఆత్మకూర్

రైతు సోదరులు జీలుగ విత్తనాలు సరఫరా చేయుటకు ఆత్మకూరు మరియు అమరచింత మండలాలలో ఆగ్రో రైతు సేవ కేంద్రాలలో అందిస్తున్నట్లు వ్యవసాయ అధికారి ఉదయ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులు 65శాతం సబ్సిడీతో 30 కిలోల బస్తాకు రైతులు చెల్లించవలసిన ఇతర 843 రూపాయలు మాత్రమే ప్రభుత్వం నిర్ణయించింది.కావున రైతులు పట్టాదారు పాస్ బుక్ ,ఆధార్ కార్డు తీసుకుని వ్యవసాయ శాఖ కార్యాలయంలో పర్మిట్ తీసుకొని ఆగ్రో రైతుసేవ కేంద్రాలలో విత్తనాలు పొందవచ్చునని ఆయన పేర్కొన్నారు .ఇట్టి విత్తనాల సరఫరా ఈనెల 19 నుండి సరఫరా చేయబడునని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ఐకేపీ వీవోఏ నిరంకుశ వైఖరిని వీడనాడాలి : సీఐటీయూ





నవ తెలంగాణ- మహబూబ్ నగర్

రాష్ట్ర ప్రభుత్వం ఐకెపి వివోఏల నిరంకుశ వైఖరిని వీడనాడాలని సిఐటియు సీనియర్ నాయకులు కే గోపాల్ డిమాండ్ చేశారు. గురు వారం జిల్లా కేంద్రంలో ధర్నా చౌక్ (టీటీడీ కల్యాణ మండపం) దగ్గర ఐకెపి వీవో ఏలు సమ్మె 32వరోజున జిల్లా కేంద్రంలో కొనసాగు తుందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఐకెపీవీవోఏల సమస్యలను పరిష్కరించా లన్నారు. ఏప్రిల్ 17 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెలో నిర్వహి స్తున్న రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఎస్ఆర్ఈపీలో గ్రామస్థాయిలో పనిచేస్తున్న 176 మంది బిఓఎల్ గ్రామ సంఘాలకు సహాయ కులుగా పనిచేస్తున్నారన్నారు. 19 సంవత్సరాల నుండి గ్రామాలలో మహిళల అభ్యున్నతికి మహిళా స్వయం సహాయక సంఘాల ఏర్పాటు చేస్తూ మహిళలు ఆర్థికం గా, సామాజికంగా ఎదగడానికి వారికి అవగాహన కల్పిస్తూ చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేలా ప్రోత్సహించి వారికి లోన్ ఇప్పించి సక్రమంగా వాటిని ప్రోత్సహిస్తున్నారు. కానీ వీరికి వీవోఏ లకు సెల్ఫోన్ నుండి కేవలం 3900 గౌరవ వేతనం చెల్లించడాన్ని సిగ్గుచేటన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఐకేపీ వీవో ఏ లను ప్రభుత్వ ఉద్యోగులుగా చేస్తామన్నారు. కానీ నేటికీ ఈ ప్రభుత్వానికి అసోయే లేదన్నారు. ఐకెపి వివో ఏ లను సేఫ్ ఉద్యోగుల గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీరికి10 లక్షల సాధారణ బీమా, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలి. సెల్ఫ్ నుండి ఐడి కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామ సంఘం గ్రేడింగ్ తో సంబంధం లేకుండా ప్రతినెల వేతనాలు వివో ఏళ్లకు వ్యక్తిగతంగా ఖాతాల్లో చెల్లించాలన్నారు. కవులు కళాకారులు రచయితల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వల్లభాపురం జనార్ధన్ ఈ సమ్మె శిబిరానికి జిల్లా ప్రధాన కార్యదర్శి వరద గాలన్న ,పట్టణ అధ్యక్షుడు ఎర్ర వెంకటయ్య సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ నాయకులు జి రాజ్ కుమార్ ఐకెపీవీఎల్ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాయకులు మంజుల ఆంజనేయులు భీమన్న రమాదేవి రమేష్ అంజమ్మ గీతలి తదితరులు పాల్గొన్నారు.



సాహిత్య సమ్మేళనాలను చేయండి

నవతెలంగాణ- వనపర్తి

ఈనెల 27, 28 తేదీలలో వనపర్తి దాచలక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో జరిగే పాటకు పట్టాభిషేకం, కవికి పట్టాభిషేకం సాహిత్య సమ్మేళనాలను విజయవంతం చేయాలని స్టీరింగ్ కమిటీ నాయకులు గంధం నాగరాజు, డి.కృష్ణయ్య రాజారాం ప్రకాష్, చీర్లనాగేంద్రం కోరారు. ఈ సందర్భంగా గురువారం వనపర్తి బార్ అసోసియేషన్ అసోసియేషన్ అధ్యక్షపదవి కార్యదర్శులు మోహన్ యాదవ్,బాల్ నాగయ్యతోపాటు పలువురు న్యాయవాదులనుకల్సి ఆహ్వానించారు. పాటకు, కవిత్వానికి ఆదరణ తగ్గుతున్న నేపథ్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించే ఈ కార్యక్రమం ఎంతో ప్రతిష్టాత్మకమైనదని వారన్నారు. మొదటి రోజు పాటకు పట్టాభిషేకంలో గాయకులు పాటలు పాడుతారని, రెండో రోజు కవి సమ్మేళనం కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పాల్గొనబోయే గాయకులు, కవులు తమ పేర్లను ఈ నెల 20 లోగా నమోదు చేయించుకోవాలని కోరారు.

సబ్సిడీపై జీలగ విత్తనాల పంపిణీ

నవ తెలంగాణ -ఆత్మకూర్

రైతు సోదరులు జీలుగ విత్తనాలు సరఫరా చేయుటకు ఆత్మకూరు మరియు అమరచింత మండలాలలో ఆగ్రో రైతు సేవ కేంద్రాలలో అందిస్తున్నట్లు వ్యవసాయ అధికారి ఉదయ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులు 65శాతం సబ్సిడీతో 30 కిలోల బస్తాకు రైతులు చెల్లించవలసిన ఇతర 843 రూపాయలు మాత్రమే ప్రభుత్వం నిర్ణయించడం జరిగినది. కావున రైతులు పట్టాదారు పాస్ బుక్ ,ఆధార్ కార్డు తీసుకుని వ్యవసాయ శాఖ కార్యాలయంలో పర్మిట్ తీసుకొని ఆగ్రో రైతుసేవ కేంద్రాలలో విత్తనాలు పొందవచ్చునని ఆయన పేర్కొన్నారు .ఇట్టి విత్తనాల సరఫరా ఈనెల 19 నుండి సరఫరా చేయబడునని తెలిపారు.

ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

• కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ వనపర్తి

ఈనెల 19వ తేదీ నుండి 27వ తేదీ వరకు నిర్వహించే ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా జరగని వార్డులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం ఐడీఓసీ కార్యాలయంలో మున్సిపాలిటీల్లో నిర్వహించే ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలపై మున్సిపల్ కమిషనర్లు, ప్రత్యేక అధికారులు, డీఈలు, ఏఈలు, శానిటరీ ఇన్?స్పెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణకు యంత్రాలను వినియోగంలోకి తేవాలని కోరారు. పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణ నిరంతరం జరగాలని, ప్రతి రోజూ చేయాల్సిన కార్యక్రమాలని పేర్కొన్నారు. పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణపై మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. ఆకస్మిక తనిఖీ చేయాలని, ఆ తనిఖీ ఫొటోలు తనకు పంపాలని కోరారు. స్వచ్ఛ వాహనం ప్రతి ఇంటికి వెళ్తున్నదా లేదా పర్యవేక్షణ చేయాలని



అన్నారు. ప్రతి ఇంటి నుండి చెత్త బయటకు రావాలని, సక్రమంగా చేయకపోతే వ్యర్థాలను మురుగుకాల్వల్లోను, బహిరంగ ప్రదేశాల్లో వేస్తారని, స్వచ్ఛ వాహనాలు సమయం ప్రకారం వెళ్లకపోతే వ్యర్థాలు పేరుకుపోయి బయట పడేస్తారని చెప్పారు. రానున్న 9 రోజుల పాటు పట్టణాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి పట్టణాలను శుభ్రం చేయాలని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఖాళీ స్థలాల్లో వ్యర్థాలను తొలగించాలని, ప్రైవేట్ స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేయడంతో పాటు శుభ్రం చేయించినందుకు అయిన వ్యయాన్ని వసూలు చేయాలని సూచించారు. కూరగాయల షాపు పండ్ల షాపు దగ్గర కూడా చికెన్ మటన్ షాపుల దగ్గర ప్రతిరోజు ఒక జవాను తిరిగి చూడాలి నీటుగా వాసన లేకుండా ఉన్నాయో లేవని చూడాలి అలా అయితే చికెన్ షాప్ మటన్ షాప్ వాళ్ళు మున్సిపాలిటీ నుంచి ఒక వ్యక్తి వస్తున్నాడు అని నీట్ గా పెట్టుకుంటారు. రోడ్ల పైన చెత్తను కవర్స్ గాని పేపర్స్ గాని ఉంటే ఒక సంచి పట్టుకుని వార్డులో తీసిన తర్వాత జాడు కొట్టాలి రోడ్డుపైన ఎక్కడన్నా నాల గుంతలు ఉంటే ఐడెంటిఫై చేసి తగు చర్యలు తీసుకోవాలి మున్సిపాలిటీ వాళ్లు పనిచేస్తున్నప్పుడు జాకెట్స్ ఎల్లో ఆరెంజ్ వేసుకోవాలి ఎందుకనగా మున్సిపాలిటీ వాళ్ళు వచ్చి పని చేశారని అందరూ గుర్తిస్తారు.మున్సిపాలిటీల పరిధిలోని విడుదల చేసి మిషన్ భగీరథ నీటిపై సమీక్షించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ మున్సిపాలిటీ సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్, ఎమ్మెల్యే ఆలన్నకు పాలాభిషేకం

నవ తెలంగాణ కొత్తకోట



కొత్తకోట మున్సిపాలిటీ అభివృద్ధికి 5 కోట్ల నిధులు మంజూరు చేసిన రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు కేటీఆర్..దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి కి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ పాలక మండలి సభ్యులు పాల్గొని పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుకేషినీ విశ్వేశ్వర్ ..మున్సిపల్ వైస్ చైర్మన్ బీసం జయ మ్మలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కొండా రెడ్డి,రామ్మోహన్ రెడ్డి,పద్మ అయ్యన్న, హోటల్ రాములు యాదవ్,చింతలపల్లి సంధ్య రవీందర్ రెడ్డి,ఖాజా మైనోద్దిన్,ఎరుకలి తిరుపతయ్య,కో ఆప్షన్ సభ్యులు జేఎం మిషెక్,వసీం ఖాన్,సుజాత అద్వాని శ్రీనులు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుకేషినీ విశ్వేశ్వర్ సభాధ్యక్షతన మున్సిపల్ పాలకమండలి సమావేశం ఏర్పాటు చేసి 38 ప్రధాన అంశాలపై మరో 14 టేబుల్ ఎజెండా అంశాలపై చర్చించి తీర్మానాలను ఆమోదం చేశారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కేసులు

నవతెలంగాణ – వీపనగండ్ల

నకిలీ విత్తనాలమ్మితే కేసులు నమోదు చేస్తామని మండల వ్యవసాయ శాఖ అధికారి డా కేశ్వర్ గౌడ్ అన్నారు మండలం కేంద్రంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రం, భవాని ప్రసన్న ట్రేడర్స్, క్రాంతి ఫర్టిలైజర్స్,, ఆగ్రోస్ విత్తనాల దుకాణాలను మండల వ్యవసాయ శాఖ అధికారి, ఎస్సై రామన్ గౌడ్ తనిఖీ చేశారు ఈ సందర్భంగా దుకాణాల్లో ఉన్న నిల్వ ఉన్న విత్తనాలను పరిశీలించారు రైతులకు నాణ్యమైన రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని సూచించారు కొనుగోలు విత్తనాలకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలన్నారు రైతులు సైతం ప్రభుత్వం గుర్తింపు పొందిన దుకాణాల్లో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు నాణ్యతలేని గుర్తింపు లేని విత్తనాలను అమ్మిన దుకాణదారులపై పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామని చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, మండల విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు

రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలి

వీపనగండ్ల : రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని రేషన్ డీలర్లు మండల తహసీల్దార్ పాండు నాయక్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు బస్వ రాజ్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల అనంతరం శాసనసభలో రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలన్నారు. వారికి గౌరవ వేతనం ఇస్తామని చెప్పి నేటికీ సీఎం కేసీఆర్ ఇవ్వకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే నెల ఐదు నుంచి రేషన్ డీలర్లు సమ్మెకు పిలుపు నివ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగానే తాసిల్దార్ కు మండల రేషన్ డీలర్లు వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించి వారికి గౌరవవేతనం ఇవ్వాలన్నారు. కమిషన్ పెంచాలని డిమాండ్ చేశారు కార్యక్ర మంలో మండల రేషన్ డీలర్లు సింగయ్య శెట్టి, సుధాకర్ రెడ్డి ,నారాయణ గౌడ్, వెంకటయ్య గౌడ్ లక్ష్మయ్య సువర్ణ పాల్గొన్నారు

ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్లో డిస్టిక్ మేనేజర్ల నియామకం

నవతెలంగాణ -పెద్దమందడి

ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ లో డిస్ట్రిక్ట్ మేనేజర్ల నియామక ప్రక్రియ ఈనెల 20వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి మహబూబ్ నగర్ పీఎం రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 20న హైదరాబాద్ కింగ్ కోటి ప్రభుత్వ హాస్పిటల్ లోని రీజినల్ మేనేజర్ కార్యాలయంలో అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని వారు తెలిపారు. ఈ ఉద్యోగానికై బిటెక్ మెకానికల్ ఉత్తీర్ణత సాధించి ఐదు సంవత్సరాలు పని అనుభవంగల అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరు కావాలని వారు సూచించారు. మిగతా వివరాలకు హైదరాబాద్ ప్రోగ్రాం మేనేజర్ నరేందర్ రెడ్డి 7995061581 సంప్రదించగలరని వారు తెలిపారు

పారిశుద్ధ్య చర్యలు గ్రామాలలో వేగవంతం చేయాలి

పెద్దమందడి : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో పారిశుధ్య చర్యలు చేపట్టాలని ప్రత్యేక అధికారి డిఎల్పిఓ రఘునాథరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని జంగమయ్యపల్లి,బలిజపల్లి,పామిరెడ్డిపల్లి, ముందర తండా, చీకిరిచెట్టు తండా గ్రామాలలోని పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి డిఎల్పిఓ రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రోడ్లు పరిశుభ్రత, డ్రైనేజ్ కాల్వలు పరిశుభ్రత, గుంతలు ఉన్నచోట మట్టితో పుడుచుట, పాత గోడలు తొలగించుట, ముండ్ల కంపలు తొలగించుట, గ్రామాలలో వేగవంతంగా పారిశుధ్య చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామము పరిశుభ్రంగా ఉంటే గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అదేవిధంగా నర్సరీలను, గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అఫ్జల్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రస్థానంలో సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి

-సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్

నవ తెలంగాణ మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి

సార్.. నమస్కారం నేను సాయి కిరణ్ ఇంటర్ బైపీసీలో 946 మార్కులు సాధించాను. మెడిసిన్ చేయాలని ఉంది. మా అమ్మ నాయన కడు పేదరికంతో ఉన్నారు. ఇప్పటివరకు నా చదువుకు అప్పులు చేసి చదివించారు. ఇక నేను పై చదువులు చదవాలంటే మీలాంటి పెద్దల సహాయం లేనిదే చదవలేను. అంటూ ఇంటర్ బైపీసీలో మండల్ టాపర్ గా వచ్చిన సాయి కిరణ్ తన ఆవేదన వ్యక్తం చేశారు. లాంగ్ టర్మ్ కోచింగ్ కోసం సహాయం చేయండి అంటూ వేడుకున్నారు. సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి-బాబు నీవు ఎక్కడ కోచింగ్ తీసుకోవాలనుకున్నావు. ఒకసారి నిర్ణయం తీసుకున్న తర్వాత మంచి చెడులు ఆలోచన చేయారాదు. ముందే మంచి ఫలితాలు ఇస్తున్న కోచింగ్ సెంటర్లను పరిశీలించు. నీకు ఎక్కడ ఇష్టముంటే అక్కడ చదువు. నీకు ఆర్థిక సహాయం చేయడానికి నేను వెనకాడను అంటూ భరోసా ఇచ్చారు. మార్కెట్లో కూరగాయలు అమ్ముకునే వ్యాపారస్తులు... సార్ మేము 20 సంవత్సరాలుగా ఇక్కడ చిరు వ్యాపారాలు చేస్తూ జీవనం సాగిస్తున్నాం. ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ రోడ్డుపై వ్యాపారాలు చేసుకుంటున్నాం. ఇప్పటివరకు ఏ రాజకీయ నాయకుడు మాకు సహాయం చేయలేదు. వస్తున్నారు పోతున్నారు. నాలుగు రోజులుగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘువేందర్ రడ్డి తన మార్నింగ్ వాక్ లో కల్వకుర్తి పట్టణంలో కలియ తిరుగుతున్నాడు. బస్టాండ్ ఉన్నత పాఠశాల మార్కెట్ ప్రధాన రహదారులు కూడళ్ళు తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. ప్రభుత్వంపై గాని నాయకుల వ్యక్తిగత పద్ధతులపై గాని ఆయన ఎక్కడ విమర్శలు చేయడం లేదు. పారదర్శకంగా పరిపాలన అందించాల్సిన పాలితులు ఎందుకు స్పందించడం లేదని మాత్రమే అడుగుతున్నారు. తాను ఎక్కడ ప్రభుత్వాన్ని విమర్శించకుండా ప్రజల నుండే సమస్యలను అడిగి తెలుసుకుంటున్నాను. వచ్చే ఎన్నికల్లో ప్రజా సమస్యలను పరిష్కారం చేసే నాయకులను మాత్రమే ఎన్నుకోవాలని పిలుపునిస్తున్నారు. నేను మీ మధ్యనే ఉంటా మీ సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా కృషి చేస్తాను అంటూ హామీలు ఇస్తున్నారు. గెలుపు ఓటములతో సంబంధం లేదు. ప్రజా సమస్యలు రాజకీయాలతో ముడిపడి ఉన్నందున ఎమ్మెల్యేగా పోటీ చేయాలని అనుకున్న. వ్యక్తి వేరు ఒక వ్యవస్థ వేరు. అందుకే ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో నిలబడి బడుగు బలహీన వర్గాల వారికి అండగా ఉండాలని రాజకీయాలను ఎంచుకున్నాను. విమర్శలు ఎన్ని వచ్చినా గతంలో నాయకుల మాదిరిగా కాకుండా పారదర్శకంగా అభివృద్ధి చేసి చూపిస్తానని దీమా వ్యక్తం చేస్తున్నారు. మీరు నాకు అండదండలు ఇస్తే మీ జీవితాలకు నేను భరోసా ఇస్తానని ప్రతి వ్యక్తికి ప్రతి కుటుంబానికి ప్రతి సంస్థకు ఆయన కలిసి హామీలు ఇస్తున్నారు.

ఐకెపి వివోఏలకు కనీస వేతనం అమలు చేయాలి

• సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు

నవతెలంగాణ వనపర్తి



ఐకెపి వివో ఏలకు కనీస వేతనం అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. వనపర్తి మండల కేంద్రంలో జరుగుతున్న ఐకెపి వీఓఏ ల సమ్మె శిబిరానికి సిఐటియు వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజ నేయులు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఐకెపి వివో ఏలకు నెలకు రూ. 3900/- రూపాయలు ఇస్తున్నారని ,ధరలు ఆకాశాన్ని తాకాయని, వేతనాలు పెంచకపోవడం అన్యాయం అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26,000 /- ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐకెపి వివో లు చేస్తున్న న్యాయ సమ్మతమైన పోరాటానికి సిఐటియు సంపూర్ణ మద్దతిస్తుందని ,రాబోయే కాలంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే బలమైన ఉద్యమాలు నిర్మిస్తామని, ఉధృతమైన పోరాటాలు నడుపుతామని హెచ్చరించారు. 10 లక్షల రూపాయలు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని , అర్హులకు సీసీలుగా ప్రమోషన్లో ఇవ్వాలని, సెర్ప్ నుండి ఐడి కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తదితర 9 డిమాండ్ల సాధన కోసం జరుగుతున్న న్యాయమైన పోరాటానికి ప్రజలు, ప్రజాతంత్ర వాదులు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారితో చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎస్.రాములు ఐకెపి వివో ఏ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వి.వెంకటయ్య,జిల్లా 14 మండలాల అధ్యక్షులు హాజరయ్యారు. జిల్లా నాయకులు దేవేందర్, కవిత, జి. ఆంజనేయులు , రాములు, శ్రీనివాసులు, అలివేల,రవి,నరసింహ, రంగన్నసత్యానారాయణ, రాజయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

విత్తన దుకాణాల తనిఖీ

నవతెలంగాణ- ఆత్మకూరు



ఆత్మకూరు పట్టణంలో వ్యవసాయ శాఖ మరియు పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో విత్తన దుకాణాలను గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అందులో భాగంగా శ్రీరామ ట్రేడర్స్, మహేశ్వరి ట్రేడర్స్, జువారి ఫార్మల్ దుకాణాలను తనిఖీ నిర్వహించారు. స్టాక్ వివరాలు పరిశీలించడమైనది. ఈ సందర్భంగా స్టాక్ వివరాలు సక్రమంగా రాయని 7,59,000 పత్తి మరియు వరి విత్తనాలు అమ్మకాలు నిలుపుదల చేశారు. విత్తన డీలర్లు నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఇట్టి తనిఖీలు ఏడిఏ దామోదర్ ,వ్యవసాయ అధికారి వినయ్ కుమార్, ఆత్మకూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.ఎస్ రత్నం ,సబ్ ఇన్స్పెక్టర్ అంజాద్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులందజేత

నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో జాతరమైదానం మినీ స్టేడియం నందు పీఎం కప్పు వివిధ విభాగాలలో నిర్వహించారు. పోటీలలో బహుమతి పొందిన విజేతలకు బహుమతులను ప్రశంసా పత్రాలను ఇచ్చారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ క్రీడాకారులు తమ యొక్క నైపుణ్యాన్ని పెంపొందించుకొని మండల స్థాయి నుంచి జిల్లా స్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరిచి ఈ ప్రాంతానికి మంచి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు ఉపాధ్యక్షులు కోటేశ్వర్ ,పిఎసిఎస్ చైర్మన్ లు గాడి కృష్ణమూర్తి ,లక్ష్మీకాంత్ రెడ్డి, జెడ్పిటిసి శివరంజని మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్ ,మున్సిపల్ కమిషనర్ నాగరాజు , మున్సిపల్ వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి,మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు మండల విద్యాధికారి భాస్కర్ సింగ్, ప్రశంస పత్రాలు మరియు మెడల్స్ ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కేఎస్ రత్నం, మండల తాసిల్దార్ సింధుజ, క్రీడాకారులు ,క్రీడాభిమానులు పాల్గొన్నారు. అమరచింత., అమరచిత పట్టణంలో నిర్వహించిన పీఎం కప్పు పోటీల బహుమతులను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో బహుమతి ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జ్యోతి పరిశియ, జడ్పిటిసి, మున్సిపల్ కమిషనర్, ప్రజా ప్రతినిధులు ,అధికారులు క్రీడాకారులు క్రీడాభిమానులు పాల్గొన్నారు.

బాలల సంరక్షణ కమిటీల ఏర్పాటు

నవతెలంగాణ వనపర్తి

మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేసి వాటి బలోపేతానికి కృషి చేస్తున్నామని జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి ఏ సురేందర్, బాలల సంరక్షణ అధికారి యం నరేందర్ తెలిపారు. పానగల్ మండలం మల్లాయపల్లి గ్రామంలో గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ ని గురువారం ఏర్పాటు చేశారు. అధికారులు ఏ సురేందర్ ఎం నరేందర్ మాట్లాడుతూ 18 ఏళ్లలోపు ఉన్న బాల బాలికల రక్షణ కోసం, వారు స్నేహపూర్వక, సురక్షితమైన వాతావరణంలో పెరగడం కోసం ప్రతి గ్రామంలో బాలల సంరక్షణ కమిటీ లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటి ద్వారా గ్రామంలో బాల్య వివాహాలు జరగకుండా బాలలందరూ బడికి వెళ్లేలా బాల కార్మికులు లేకుండా బాలలపై ఎలాంటి వేధింపులు జరగకుండా చూడాలన్నారు.. గ్రామంలో పిల్లలకు ఎలాంటి సమస్య వచ్చినా ఈ కమిటీ వెంటనే స్పందించి దాన్ని పరిష్కరించడానికి ప్రయత్నించాలన్నారు. అవసరమైతే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. స్థానికంగా ఉన్న పరిస్థితుల గురించి బాలలకు ఎదురయ్యే ప్రమాదాల గురించి అక్కడ జీవించే స్థానికులకే ఎక్కువగా అవగాహన ఉంటుందన్నారు. వేధింపులు జరిగే ప్రాంతాలను,వేధింపులకు పాల్పడగలిగే వ్యక్తులను,ముందు గుర్తించి వారి నుంచి పిల్లలను రక్షించగలిగేది కూడా స్థానికులేనన్నారు. కాబట్టి స్థానికులు సంఘటితంగా కమిటీ ద్వారా పిల్లల కోసం పనిచేయగలరని సూచించారు. . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జయకళ, పంచాయతీ సెక్రెటరీ నాగరాజు,అంగన్వాడీ టీచర్లు సరాలదేవి, శంకరమ్మ సుగుణ,శివలీల,మెంబర్స్, గ్రామ పెద్దలు, పిల్లలు ఈ పాల్గొన్నారు.

24న మాజీ ఎమ్మెల్యే వర్ధంతికి తరలిరండి

• అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్

నవతెలంగాణ వనపర్తి



ఈనెల 24న నిర్వహించే మాజీ ఎమ్మెల్యే మూలమల్ల జయరాములు వర్ధంతి సభకు జిల్లా నలుమూలల నుంచి అందరూ తరలిరావాలని అఖిలపక్ష ఐక్యవేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 24 తేదీన ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు కీర్తిశేషులు మాజీ ఎమ్మెల్యే ఎం జయరాములు వర్ధంతిని మర్రికుంటలోని పాలకేంద్రం ఎదురుగా ఆయన సమాధి దగ్గర అఖిలపక్ష ఐక్యవేదిక తరపున ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. వనపర్తి లోని బీసీ, ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీ ప్రియతమ నాయకుడు మాజీ ఎమ్మెల్యే మూలముల్ల జయరాములు వనపర్తి ప్రజలకు పేద ఎమ్మెల్యేగా గెలిచి బస్సులలో అసెంబ్లీకి వెళ్లి ప్రజల కష్టసుఖాలను తీర్చే వ్యక్తిగా పేరు తెచ్చుకున్న ఎమ్మెల్యేగా గుర్తింపు పొందారన్నారు. వారి జయంతి తెలియనందున వారి వర్ధంతిని మాత్రం పోయిన సంవత్సరం నుండి ఐక్యవేదిక ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. వారి కుటుంబ సభ్యులు ఆయన అనుచరుల కుటుంబ సభ్యులు వనపర్తి లోని బీసీ, ఎస్టీ ఎస్సి ,మైనార్టీ వర్గాలు ఆయన అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో అఖిలపక్ష ఐక్యవేదిక ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, కార్యదర్శి రమేష్, బల్మూరి భాస్కర్, చంద్రయ్య, భాస్కర్ రెడ్డి షఫీ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కార్డును నవీకరణ చేయించుకోవాలి : తహసీల్దార్

నవతెలంగాణ -పెద్దమందడి



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 10 సంవత్సరాలు దాటిన ఆధార్ కార్డు నవీకరణ చేయించు కోవాలనిపెద్దమందడి తాసిల్దార్ సంధ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు అప్డేట్ చేయించుకుంటే బ్యాంకు ఖాతాలకు గాని వివిధ రకాల ఉపయోగానికి ఆధార్ కార్డు పనిచేస్తుందని వారు అన్నారు. తప్పనిసరిగా 10 సంవత్సరాలు దాటిన అదార్ కార్డును ప్రతి ఒక్కరూ నవీకరణ చేయించుకోవాలని అన్నారు. ఇప్పటికే చాలామంది తమ చిరునామాలు, ఫోన్ నెంబర్లు మారి ఉంటాయని అలాంటివారు తమ అదార్ కార్డును నవీకరణ చేయించుకోవడం మంచిదన్నారు. ఆధార్ కార్డు సెంటర్లో నవీకరణ ఫారం తీసుకొని మార్పులు చేయవలసిన వివరాలు తప్పులు లేకుండా పూర్తి చేయించుకోవాలని వారు అన్నారు.

అంకితభావంతో పనిచేస్తే ఉత్తమ ఫలితాలు

నవ తెలంగాణ -వనపర్తి



ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తే పదవ తరగతి, ఇంటర్మీడియట్లో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గత సంవత్సరం 10వ తరగతి, ఇంటర్మీయట్ ఫలితాలు ఆశించిన స్థాయిలో రాకపోవడంపై విద్యా శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఫలితాలు ఆశించిన స్థాయిలో రాకపోవడానికి గల కారణాలను విద్యాశాఖ అధికరులను ప్రశ్నించారు. విద్యా శాఖ అధికారులు తక్కువ ఫలితాలు రావడానికి గల కారణాలు సమీక్షలో తెలియజేశారు. విద్యార్థులు సక్రమంగా పాఠశాలలకు హాజరు కాకపోవడం అదేవిధంగా తల్లిదండ్రులు వలసలు వెళ్లడం ప్రధాన కారణాలని వివరించారు. కొంతమంది పాఠశాలలకు గైర్హాజర్ అయి పనులలో వెళ్లడం సైతం ఒక కారణమని తెలియజేశారు. సబ్జెక్టు వారీగా టీచర్ల కొరత ఉండడం, విద్యార్థులు సెల్ ఫోన్లు వాడటం, పండగ సమయాల్లో తమ ఏకాగ్రతను కోల్పోవడం వల్ల సరైన ఉతీర్ణత సాధించలేదని తెలిపారు. స్పందించిన కలెక్టర్ విద్యార్థులు పనులకు వెళ్లకుండా క్రమంగా పాఠశాలకు వచ్చే విధంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఇకముందు ఉపాధ్యాయులు మారిన కాలానుగుణంగా బ్రిడ్జ్ కోర్సులు, డిజిటల్ విద్యను సైతం అందించేటట్లు సిద్ధం కావాలన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక, క్రీడలు, అన్ని రంగాల్లో మెలకువలు నేర్పించి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. మండల ఎడ్యుకేషన్ అధికారులు సెక్టరియల్ అధికారులు పాఠశాలలపై పర్యవేక్షణ పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. ఇలాంటి ఫలితాలు పునరావృతం కాకుండా తీసుకోవలసిన అన్ని జాగ్రత్తలు పకడ్బందీగా తీసుకోవాలని ఆదేశించారు ఈ సమావేశంలో డి. ఈ. ఓ గోవిందరాజులు, ఆర్.సి. ఓ వనజ, డి.ఎస్.సి.డి. ఓ నుషిత, వెనుకబడిన సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్, డి.టి.డి. ఓ శ్రీనివాస్, ఎమ్. ఈ. ఓ లు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్‌ను ప్రతిఒక్కరూ అప్డేట్ చేసుకోవాలి : కలెక్టర్

నవతెలంగాణ -రేవల్లి

మండలకేంద్రంలో గ్రామ పంచాయతీల వారీగా ఆధార్ డాక్యుమెంట్ అప్డేట్ క్యాంపుల కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. ఆధార్ కార్డ్ జారీ చేసినప్పటి నుండి 10 ఏళ్ళఆధార్‌డాకుమెంట్ అప్డేట్ తప్పని సరి,లేదంటే ఆధార్‌తో సంబంధిత అన్ని సేవలు నిలిపివేయబడుతాయన్నారు. ఆధార్ కార్డులో వివరాలు లేదా చిరునామాకి సంబంధించిన వివరాలను అప్డేట్ చేసుకోవాలన్నారు.

2016 వ సంవత్సరం కి ముందు క్రొత్తగా ఆధార్‌తీసుకున్నప్పుడు ఎలాంటి వ్యక్తిగత వివరాలు కి సంబంధించిన డాకుమెంట్, అదే విధంగాచిరునామా కి సంబంధించిన డాక్యుమెంట్ ఇలాంటివి ఏమి ఇవ్వకుండా కేవలం ఒకఅప్లికేషను తో అప్పుడు కొత్త ఆధార్ తీసుకుని వుంటారని గుర్తుచేశారు.

పైన చెప్పిన విధంగా 2010 నుండి 2016 వ సంవత్సరం లోపల ఎవరైతే కొత్త ఆధార్ తీసుకుని వుంటారో వారు, ఖచ్చితంగా ఏదేని డాకుమెంట్స్ ఇచ్చి అప్డేట్ చేసుకోవాలన్నారు. ఈ అప్డేట్ ఎందుకు చేసుకోవాలి? చివరి తేదీ ఎప్పుడు ?ఈ ఆధార్ డాక్యుమెంట్ అప్డేట్ వలన మనం వాడుతున్న ఆధార్ నెంబర్ కి పటిష్ట భద్రత మరియు

ఖచ్చితత్వ సమాచారం వుంటుంది. దీనికి చివరి తేదీ: ఆగస్ట్,2023 వరకు అవకాశం ఇచ్చారన్నారు. ఆ తరువాత అప్డేట్ చేసుకొని ఆధార్‌లని క్యాన్సిల్ చేసే అవకాశాలు, మెండుగాఉన్నాయి. కావున ప్రజలందరూ జాగ్రత్త పడగలరు.మీ ఆధార్ కి మీ యొక్క డాకుమెంట్ అప్డేట్ చేసుకోగలరు.

బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

• జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్ రెడ్డి



నవతెలంగాణ- కందనూలు

బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం కింద 2023-24 విద్యా సంవత్సరానికి 3, 5, 8వ తరగతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో ప్రవేశాలకు జిల్లాలోని అ ర్హులైన గిరిజన బాలబాలికల నుంచి జూన్ 2వరకు దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కమలాకర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే అవకాశం లభిస్తుందని, 3, 5, 8 తరగతుల్లో జిల్లాలకు మొత్తం 45 సీట్ల ఉన్నాయని చెప్పారు. వీటిలో 37 సిట్లు జర్నల్ ప్రాంతానికి చెందిన గిరిజనులకు, 4 సీట్లు చెంచులకు, 4 సీ ట్లు ఏజెన్సీ ప్రాంతానికి చెందిన గిరిజనులకు రిజర్వ్ చేయబడతాయని పేర్కొ న్నారు. విద్యార్థుల తల్లిదం డ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతంవారికి రూ. 1.5 లక్షలు, పట్టణ ప్రాంతం వారికి రూ. 2 లక్షల లోపు ఉండాలని పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు కులం, ఆదాయం, నివాస సర్టిఫికెట్లతో పాటు చదువుకున్న పాఠశాలల నుంచి బోనఫైడ్ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డు, జనన ధృవీకరణ పత్రం, ఫొటోలు తదితర సర్టిపికెట్లతో కలెక్టరేట్‌లోని గిరిజ న సంక్షేమ శాఖ కార్యాలయం, మన్న నూర్ సహాయ గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయాల్లో దరఖాస్తులను నిర్ణీత సమయంలో అందజేయాలని జిల్లా గిరిజ న సంక్షేమ శాఖ అధికారి కమలాకర్ రెడ్డి ఒక ప్రకటనలో సూచించారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం..

• జకినాలపల్లి సర్పంచ్ అనిల్ రెడ్డి



నవతెలంగాణ - ఊరుకొండ

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా.. గ్రామపంచాయతీ పరిధిలోని ఆడపడుచులను ఆదుకోవడమే తన లక్ష్యమని జకినాలపల్లి సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని జకినాలపల్లి గ్రామానికి చెందిన బొల్లు కలమ్మ కృష్ణ య్య దంపతుల కూతురు అశ్విని వివాహానికి రూ.15వేలు లాల్ కోట కృష్ణ మల్లీశ్వరి దంపతుల కూతురు ఇందు వివాహానికి రూ.15వేలు ఆర్థిక సహాయం అందజేశారు. తాను సర్పంచ్‌గా ఎన్నికైన నాటినుండి నేటి వరకు గ్రామంలో ఏ ఇంట్లో ఆడపడు చు పెళ్లి జరిగిన తన వంతు సాయంగా రూ.15వేలు అందజేస్తున్నానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాస్కర్, శంకర్, ఇదమయ్య, ఆడపడుచు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఉచితంగా అందించాలి

నవ తెలంగాణ- కందనూలు

భారత రాజ్యాంగం, అలాంటి గ్రంథంపై నూటికి 90శాతం ప్రజలకు అవగాహన లేకనే పార్లమెంటరీ, ప్రజాస్వామ్యం విఫలమైపోతుందని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సాయి మహరాజ్ అన్నారు. దీంతో ప్రజా జీవితం అన్ని రంగాలలో అభివృద్ధి లేక అధోగతి పాలవుతున్నారని అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా సామాన్య ప్రజలు, అవకాశాల్లో అంతస్తులు ముందడుగు వేసి ప్రధాన స్రవంతిలో కలవడానికి ప్రజలందరికీ "భారత రాజ్యాంగం" గ్రంథం ఉచితంగా పంపిణీ చేయమని మీ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని ధర్మసమాజ్ పార్టీ డీఎస్‌పీ డిమాండ్ చేస్తుంది. గతంలో రిప్రజెంటేషన్ ఇచ్చిన ప్రభుత్వం నుంచి స్పందన లేని కారణంగా గురువారం జిల్లాలో తమ నిరసన(ధర్నా) తెలియజేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్, నాగార్జున, రాష్ట్ర నా యకులు శంకర్ మహరాజ్, పి.రవి, చంద్ర శేఖర్, రామకృష్ణ, రవి,ఈశ్వరయ్య, భీమ్ రావు, శశి తదితరులు పాల్గొన్నారు.

నేరాలను అరికట్టడంలో ముందుండాలి

నవతెలంగాణ -కందనూలు



నాగర్ కర్నూల్ ఎస్పీ కే మనోహర్, అడిషనల్ ఎస్పీ రామేశ్వర్ ఆధ్వర్యం లో జరిగినటువంటి డిస్ట్రిక్ట్ ఆన్లైన్ క్రైమ్ మీటింగ్లో నే రాల మీద సమీక్ష ని ర్వహించారు. ఆన్లైన్ క్రైమ్ మీటింగ్లో శాంతిభద్రతలను కాపాడ డంలో నేరాలను అరికట్టుటలో జిల్లా తెలంగాణ రాష్ట్రంలో ముందంజలో ఉండాలని ఎస్పీ కె మనోహర్ అందరూ ఆఫీసర్లకు దిశని ర్దేశం చేశారు. ఈ నిర్వహిం చిన టువంటి ఆన్లైన్ క్రైమ్ మీటింగ్లో జిల్లాలో ఉన్న డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు అందరూ, ఐటి కోర్‌స్టాఫ్ పాల్గొన్నారు.

పక్కగా అమలు చేయాలి

నవతెలంగాణ -బిజినేపల్లి

జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం పాలెంలో వైద్యఆరోగ్య శాఖలో అమలవుతున్న కార్యక్రమాల అమలుపై ప్రొగ్రాం అధికారులతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె సుధాకర్‌లాల్ మాట్లాడుతూ.. న్యూట్రిషియన్ కిట్, కేసీఆర్ కిట్, వాక్సినేషన్ కార్యక్రమాలు పక్కాగా అమలు చేయాలని, ఎన్‌సీడీ కార్యక్రమం అమలులో ఎటువంటి అలసత్వం ప్రదర్శించొద్దని కంటివెలుగు కార్యక్రమాన్ని వేగవంతంగా నిర్దేశంచబడిన లక్ష్యాన్ని సాధించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్ సీడీపీవో డా. కృష్ణ మోహన్, డీపీవో రేణయ్య, నిరంజన్, విద్యాసాగర్, సురేష్ విజయ్‌కుమార్, ప్రవీణ్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ -వెల్దండ

మండల పరిధిలోని రాచూర్ గ్రామానికి చెందిన చెట్ల వెంకటయ్యకు చెందిన పాడి ఆవు ఇటీవల పిడుగుపడి మృత్యువాత పడింది. ఈ విషయాన్ని గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గున్నెళ్ల శ్రీనివాస్ సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ కుమార్ దృష్టికి తీసుకురాగా స్పందించిన సంజీవ్ కుమార్ తన వంతు సహాయంగా రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. రైతు వెంకటయ్య కుటుంబానికి ఆసరాగా ఉంటానని సంజీవ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వెంకట్‌రావు, బాలకృష్ణ, మైనుద్దున్, రాజశేఖర్, దేవేందర్, రాఘ వేందర్, రమేష్, కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక..

నవ తెలంగాణ -వెల్దండ

కల్వకుర్తి పట్టణానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు దాదా పు 50 మందికి గోలి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మండల పరిధిలోని నారాయణపూర్‌లో నిర్వహించిన సమావేశంలో గోలి శ్రీనివాస్‌రెడ్డి కార్యకర్తలకు కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశానికి దిక్సుచిగా తెలంగాణ రాష్ట్ర పథకాలు దేశానికే ఆదర్శం నిలుస్తున్నయన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అందరూ పనిచేయాలని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ క్రియాశీల పాత్ర పోషిస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మిల్లర్లు పేచీ పెడితే చర్యలు తప్పవు

• అదనపు కలెక్టర్ మోతిలాల్

నవతెలంగాణ- కందనూలు

కొనుగోలు కేంద్రాల నుంచి అధికారులు వరిధాన్యాన్ని సర్టిఫై చేసి అలాట్మెంట్ ప్రకారం పంపించిన వరిధాన్యాన్ని రైస్ మిల్లర్లు వరి సేకరణలో పేచీలు పెడుతూ రైతులను ఇబ్బందుల గురిచేస్తే చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ మోతిలాల్ మిల్లర్లను హెచ్చ రించారు. గురువారం మండలంలోని మంతటి గ్రామ పరిధిలోని మహాలక్ష్మి పారాబైల్ రైస్‌మిల్‌లో మిల్లుకు వచ్చిన వరి ధాన్యం సేకరణలో జాప్యం చేస్తున్నారన్న సమాచారంతో అదనపు కలెక్టర్ సందర్శించారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను ఆయన పరిశీ లించారు. ఏఈవోలు ఇచ్చిన సర్టిఫై ఆధారంగా మిల్లర్లు ధాన్యం దిగుమతి చేసుకోవాలన్నారు. మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే సేకరించి, రైతులకు అన్లోడ్ రసీదులను అందజేయాలని ఆదేశించారు. రైతుల నుంచి ధాన్యం సేకరణకు మిల్లర్లు పేచీలు పెడితే చర్యలు తప్పవన్నారు. రైతులతో మాట్లాడి వివరాలు సేకరించారు.



వరి కొనుగోలు వేగవంతం చేయాలి

• రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు



నవతెలంగాణ -తెలకపల్లి

జిల్లాలో వరి కొనుగోలును వేగవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు అన్నారు. గురువారం జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని పరి శీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ధాన్యంలో తాలు ఉన్నాయని తేమ పేరుతో కొనుగోలు కేంద్రాలలో కాంటాలు చేయడం లేదని కాంటాలు వేసిన దగ్గర కూడా 40 కిలోల బ్యాంకు మూడు నుంచి నాలుగు కిలోల తరుగు తీస్తున్నా రని ఆయన దుయ్యబట్టారు గడ్డంపల్లి గ్రామంలో దాదాపుగా వందమంది రైతు లు 20 రోజుల నుంచి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తీసుకువచ్చి నానా అవ స్థలు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు కొనుగోలు కేంద్రం దగ్గరికి లారీలు వెళ్లడానికి మార్గం లేదనే సాకుతో కాంటాలు చేయట్లేదని కాంట వేసిన ధాన్యం సంచులు కూడా నేటికి కొనుగోలు కేంద్రంలోనే ఉన్నాయని తక్షణమే పరి ష్కారం మార్గం చూసి వడ్లు కొనుగోలు చేసి తరుగు తీయకుండా మిల్లర్లకు ఖచ్చి తమైన ఆదేశాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చిలుక బాలరెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి గోపాసు లక్ష్మణ్ నాయకులు బాబు రైతులు అలివేల కమ్మర్ శేఖర్ నిరంజన్ అమ్మ మంగళ్ బుచ్చ మ్మ మిద్దెబాబు మొగిలి రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమంలో బీఆర్ఎస్ ముందంజ: ఎమ్మెల్యే బీరం



నవ తెలంగాణ- కోడేరు

ప్రజా సంక్షేమంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ముందంజలో ఉందని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. నాలుగున్నర ఏళ్లలో కొల్లాపూర్‌లో పలు అభివృద్ధి పనులను చేపట్టామని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో బ్రిడ్జిల్లేక ప్రజలు రోడ్లు దాటే పరిస్థితి లేకున్నప్పటికీ అవసరమైన చోటల్లా బ్రిడ్జిలు నిర్మించామని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా కిడ్నీ సంబంధిత రోగులు దూరం వెళ్లాల్సిన పని లేకుండా కొల్లాపూర్ లోనే డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకున్నామని ఆయన గుర్తుచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లవేళలా ప్రజా సంక్షేమాన్ని కోరుకుంటుందని రైతుల పక్షాన నిలబడుతూ సాగునీటి కొరత లేకుండా ప్రతి ఒక్క రైతుకు చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించామన్నారు. తొందర్లోనే ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేస్తుందని అన్నారు. అలాగే రెండో విడత దళిత బంధు ప్రభుత్వ సూచనల మేరకు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ సంక్షేమం కోసం కృషి చేసే బీఆర్ఎ స్ ప్రభుత్వానికే ఓటు వేయాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దురెడ్డి రఘువర్ధన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్ నాయక్, సర్పంచ్ వెంకటస్వామి, మండల అధ్యక్షుడు సూర్య రాజశేఖర్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం, సింగిల్ విండో చైర్మన్ చిన్నారెడ్డి, విండో డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకుందాం

• బీడీఎస్ సంస్థ చైర్మన్ సౌమ్య నాయక్

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

తోటలను పెంచుకుందాం పర్యావరణాన్ని కాపాడుకుందామని దీంతోపాటు ఆర్థికంగా ఎదగడానికి అవకాశం ఉందని బీడీ ఎస్ సంస్థ చైర్మన్ సౌమ్య నాయక్ రైతులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో వివిధ గ్రామాలకు చెందిన రైతులకు తోటల పెంపకం వాటి వల్ల కలిగే లాభాలు వాతావరణ పర్యావరణంపై పర్యావరణ సంస్థలైన జీకే ఎఫ్ సీఎల్ ఐఎం ఈ టెట్ సంస్థ ప్రతినిధులు రైతులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు మామిడి తోటల పెంపకం, వేప, సీతాఫలం, తదితర తోటల వివరాలను రైతులు వివరాలను ఆన్లైన్లో ప్రతి రైతు పేరు నాటిన మొక్కల వివరాలను నాటిన తోటల వివరాలను తెలియపరచాలని, వారికి 20 సంవత్సరాల వరకు ఒప్పందం ఉంటుందని ఎకరాకు రూ. 4 వేలు వస్తాయని వారు తెలిపారు. ఈ అవగాహన సదస్సులను అచ్చంపేట, పెద్దకొత్తపల్లి, కోడేరు వంగూరు తదితర మండలాలలో రైతులకు ఆగాన సదస్సులో నిర్వహించామని వాటిలో మంచి స్పందన రైతుల నుంచి వచ్చిందని వారు అన్నారు. పర్యావరణను సంరక్షణలో రైతులు భాగస్వాములు కావాలని వారు రైతులకు సూచించారు. రైతులకు ఏమైనా సమాచారం కావాలన్నా ఈ క్రింది సెల్ నెంబర్లకు 9154475809, 9553923959 ఫోన్ చేసి వివరాలు కనుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఎల్ఐ ఎం ఈ ట్రేడర్ ప్రతినిధులు కృష్ణ, షాహిద్, లిఖిత మిశ్రా, లక్ష్మీనారాయణ, దినేష్, రమేష్ నాయక్, నరేష్‌నాయక్, చిట్టిబాబు, ఉష, పాష, దేవుని తిరుమలాపూర్ సర్పంచ్ సత్యం, పలుగ్రామాల రైతులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న వీవోఏల నిరవధిక సమ్మె



తెలకపల్లిలో..

నవతెలంగాణ - తెలకపల్లి

వీవోఎలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం నెలకు రూ. 26 వేల రూపాయలు చెల్లించాలని కోరుతూ మండల కేంద్రంలో చేపట్టిన నిరవధిక సమ్మె దీక్షలు గురువారం 32వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 18 సంవంత్సరాల నుంచి మహిళా సంఘాలకు వీవోఏలు ఆర్థికంగా, సామాజికంగా సేవలు అందిస్తున్నామని అయినా కనీస వేతనం కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి వీవోఏల న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీవోఏల మండల అధ్యక్షురాలు నాగలక్ష్మి, కార్యదర్శి సుధ, కో-శాధికారి మల్లేష్, ఖాజాజీ, నీలమ్మ, పరహాతు బేగం, గిరిజ, రామకృష్ణ, రజిత సైదమ్మ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలో వీవోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి32వ రోజుకు చేరు కుంది. ఈ సందర్భంగా వీవోఏల సంఘ అధ్యక్షుడు గండు వెంకటయ్య మాట్లాడుతూ.. వీవోఏలు మండుటెండను సైతం లెక్కచేయకుండా చిన్నారులతో నిరవధిక సమ్మెలో కూర్చొని సమ్మె చేస్తుంటే కనీసం మహిళలు అని చూడకుండా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ప్రభుత్వ అధికారులు కానీ మొద్దు నిద్ర పోతున్నారని, తాము ఏమి గొంతెమ్మ కోరికలు కోరడం లేదని ప్రభుత్వం ఇస్తానన్న వేతనాలు మాత్రమే ఇవ్వాలని, తమ డిమాండ్లను పరి ష్కరించాలని కోరుతున్నామన్నారు. తమ డిమాండ్లను పరిష్క రించేంతవరకు నిరవధికసమ్మెను విరమించేది లేదన్నారు. కార్యక్రమంలో సావిత్ర మ్మ, గోపాల్‌నాయక్, రాజేష్, జగన్, వెంకటస్వామి, ప్రవీణ్, శివలీల, కురుమయ్య, రాజు, సుధాకర్, నజియా, సురేఖ, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

మార్నింగ్‌వాక్‌లో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

నవ తెలంగాణ- కల్వకుర్తి

కల్వకుర్తి నియోజకవర్గంలో సామాజిక సేవ కార్యక్రమాలతో దూసుకు పోతున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ గురువారం ఉదయం కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో మార్నింగ్ వాక్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వాకర్స్ క్లబ్ సభ్యులతో పాటు కలిసి వాకింగ్ చేశారు. పట్టణంలో నెలకొన్న సమస్యలను వాకర్స్ క్లబ్ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఐక్యత ఫౌండేషన్ నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి సభ్యుల కు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజవర్గ ప్రజల అభివృద్ధి ధ్యేయంగా ఐక్యత ఫౌండేషన్ ఆవిర్భవించిందని ఎవరికి ఎప్పుడు ఎక్కడ ఏ సమ స్య వచ్చినా ఫౌండేషన్ సభ్యులు స్పందిస్తారని అన్నారు. గత ఎనిమిది నెలలుగా నియోజవర్గంలో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని వివరించారు. నియోజవర్గంలో ఇప్పటికే ప్రజల సౌకర్యార్థం 9 అంబులెన్స్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ అంబులెన్స్ ద్వారా ప్రజలకు ఎంతో ఉపయోగం ఉందన్నారు. కల్వ కుర్తిలో వంద పడకల ఆస్పత్రి లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడు తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనతోపాటు స్థానిక నాయకులు యూసుఫ్ బాబా, వాకర్స్ క్లబ్ సభ్యులు విష్ణువర్ధన్‌రెడ్డి, సత్యం, బాలయ్యగౌడ్, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, నరసింహ, వెంకటయ్య పాల్గొన్నారు.



కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి..

ఊరుకొండ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకో వాలని సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని జకినాలపల్లిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ అనిల్‌రెడ్డి, ఎంపిటిసి బంగారమ్మ శంకర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ భాస్కర్, ఎంపీటీసీ బంగారమ్మ శంకర్, వార్డ్ సభ్యులు కరుణాకర్ రెడ్డి, ఇదమయ్య, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మత్స్యకారుల ముఖ్య నాయకుల సమావేశం

నవతెలంగాణ- కందనూలు

జిల్లా మత్స్య పారిశ్రామిక జిల్లా ఎన్నికలపై ముఖ్య నాయకులతో ఎమ్మెల్సీ బండ ప్రకాష్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బండ ప్రకాష్ మాట్లాడుతూ.. జిల్లా మత్స్య పారిశ్రామిక జిల్లా ఎన్నికల కోసం జిల్లాలో మత్స్య పారిశ్రామిక సంఘాల నాలుగు నియోజకవర్గలో ఉన్న 11మందితో అడక్ కమిటీ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా గ్రామ గ్రామన తెలంగాణ ముదిరాజ్ మహాసభ కమిటీలను, మండల కమిటీలను వేయాలని తెలిపారు. మన మత్స్య సంపదతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లా కేంద్రంలో చేపలతో ఫుడ్ ఫెస్టివల్ మృగశిర కార్తె రోజు సందర్భంగా మూడు రోజులు జూన్ 08, 09, 10 తేదీలో చేపలతో... ఫ్రై, చేపల పులుసు, స్పెషల్ చేప బిర్యానీ , చేప మిర్చీలు, రకరకాల రుచులతో వంటకాల నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉచిత చేప పిల్లల పంపిణీ వెనుకబడిన ముదిరాజ్ సామాజిక వర్గానికి మత్స్య సమీకృత సబ్సిడీ పథకాలను సీఎం కేసిఆర్‌కి తెలియజేసి అమలు చేయించిన మహానుభావుడు శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాశ్‌కు తెలంగాణ రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య చైర్మన్‌గా నియమితులైన.. తెలంగాణ ఉద్యమకారుడు, మత్స్యరంగ నిపుణుడు, జర్నలిస్ట్ పిట్టల రవీందర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా మత్స్య సహకార సంఘాల నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి.. శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కురుమ్మయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్ముల శ్రీకాంత్, జిల్లా కా ర్యదర్శి బంగారయ్య, మత్స్య సహకార సంఘాల మండల అధ్యక్షుడు గూళ్ల హరికృష్ణ ముదిరాజ్, మండల అధ్యక్షుడు తుమ్మల అల్లో జీ , మండల ఉపాధ్యక్షుడు కొరుపాల శేఖర్, ప్రధాన కార్యదర్శి యనమోని తిరుపతయ్య, ఎద్దుల ఆంజనేయులు, పాల్గొన్నారు.



బ్రిడ్జి భూషణ్ చరణ్ సింగ్‌ను ఎంపీ పదవి నుంచి తొలగించాలి..

• సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్



నవ తెలంగాణ -కందనూలు

మహిళ రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న ఎంపీ బ్రిడ్జిభూషణ్ చరణ్ సింగ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుని తొలగించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో నాగనూల్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతనెల రోజులుగా ఢిల్లీ జంతర్ మంతర్‌లో మహిళా రెజ్లర్లు తమపై బ్రిడ్జిభూషణ్ చరణ్ సింగ్ లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడని ధర్నా నిర్వహిస్తున్న దేశ ప్రధాని మాత్రం కనీసం మాట్లాడకపోవడం సిగ్గుచేటని అన్నారు. వారు తీసుకొచ్చిన పతకాలు మాత్రం ఈ ప్రభుత్వానికి అవసర మని అప్పుడు మాత్రం వారిని పిలిచి సన్మానం చేశారని, తమకు అన్యాయం జరిగిందని ధర్నాలు నిర్వహిస్తున్న కనీసం స్పందిం చకపోవడం బీజేపీ ప్రధానమంత్రి హెూం మంత్రి వ్యవహారాలు ఎలా ఉన్నా యో అర్థ మవుతుందన్నారు. మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కనీసం మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపా ధ్యక్షుడు పర్వతాలు, కో-శాధికారి అశోక్, సీఐటీయూ నాయకులు హు స్సేన్, నరేష్, సుమలత, రామస్వామి, అశోక్, రమేష్ పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి



నవ తెలంగాణ- కందనూలు

జిల్లా కేంద్రంలో బీసీ కుల సంఘం నాయకులతో బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా కన్వీనర్ డి.అరవింద్‌చారి వారిని కలిసి త్వరలో నిర్వహించే బీసీల హక్కుల సాధన సభను విజయవంతం చేయాలని వారిని విజ్ఞప్తిచేశారు. ఈ సందర్భంగా బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా కన్వీనర్ డి. అరవింద్‌చారి మాట్లాడుతూ.. కుల సంఘాలుగా విడిపోయి పోరాడే కంటే అందరూ బీసీకుల సంఘాలు ఏకతాటిపైకి వచ్చి ఐక్యమత్యంతో పోరాడి రాజ్యాంగబద్ధంగా రావాల్సిన మన వాటా విద్యా, ఉద్యోగ, ఆర్థిక రాజకీయ రంగంలో హక్కులు సాధించుకోవాలన్నారు. వార్డ్‌మెంబర్ నుంచి పార్లమెంటరీ స్థాయి వరకు జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో పార్లమెంట్ స్థాయిలో బీసీలు ఉండాలన్నారు. అందరు కలిసి పోరాడితేనే ప్రభుత్వాలు దిగివస్తాయని లేదంటే బీసీల ను ప్రలోభాలకు గురిచేసి ఓటు బ్యాంకుగానే, జెండాలు మోసేవారు గానే చూస్తారన్నారు. అందుకే ఓట్లు మనవే సీట్లు మనమే నినాదంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరెకటిక సంఘం జిల్లా అధ్యక్షుడు కళ్యాణ్‌కర్, శ్రీనివా సులు, వడ్డే తిరుపతయ్య, హరికిషన్, బాలరాజు, గోపాల్ ముదిరాజ్, శ్రీనివాస్‌యాదవ్, మహేష్ కురుమ పాల్గొన్నారు.

అదివాసి పిల్లలకు ఉచిత విద్య

• జిల్లా అధ్యక్షుడు మిడిదొడ్డి శివశంకర్



నవ తెలంగాణ -అచ్చంపేట రూరల్

ఆదివాసి పిల్లలు చదువుకోలేని వారు, బడికి వెళ్లలేని వారికోసం శ్రీ సరస్వతీ విద్యాపీఠం వారి సహకారంతో ఏకల్ విద్యాలయ కేంద్రాలు ఏర్పాటు చేసి వారికి నాణ్యమైన విద్యను ఉచితంగా అందిస్తున్నామని వనవాసి సేవా ప్రకల్ప జిల్లా అధ్యక్షుడు మిడిదొడ్డి శివశంకర్ అన్నారు. గురువారం పట్టణంలో వనవాసీ సేవా ప్రకల్ప బాలుర హాస్టల్‌లో సహ ప్రధానాచార్యులు క్రాంతి కుమార్ నిర్వహించిన రెండురోజుల వనవాసీ విద్యార్థి వికాస్ యోజన ప్రశిక్షక్ వర్గకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యతోపాటు, క్రమశిక్షణతో కూడిన చదువు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె. బాలరాజు, మిర్యాల సుధాకరయ్య, పోల సత్యనారాయణ, గార్లపాటి పాండురంగం, కేతేపల్లి వెంకటేష్, ఇందిరమ్మ ఉదయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

హెూంగార్డు ఆత్మహత్య

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

మే 16 న మంత్రి సత్యవతి రాథోడ్ పర్యటన బందోబస్తుకు వచ్చిన ఈగల పెంట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డు వెంకటేష్ గల్లంతైన విషయం నవతెలంగాణ పాఠకులు అందరికీ తెలిసిందే. పోలీసులు గత రెండు రోజులుగా శ్రమించిన అనంతరం గురువారం హెూంగార్డు వెంకటేష్ మృతదేహాన్ని మన్ననూరులోని ఊసర్లబండ కుంట వద్ద కనుగొన్నారు. మృతదేహం బాగా కుళ్లిపోయిన స్థితిలో ఉండి చెట్టుకు వేలాడుతూ ఉండడంతో ఆత్మహత్యగా భావిస్తున్నామని ఆత్మహత్యకు దారి తీసిన కారణాలు విచా రణలో తెలుస్తాయని అమ్రాబాద్ ఎస్సై వీరబాబు తెలిపారు.

ఈ ఫైలింగ్ విధానంపై సమీక్ష సమాశం

నవతెలంగాణ- కందనూలు

కలెక్టరేట్, ప్రతీ కార్యాలయంలో నిత్యం కొనసాగే పత్యుత్తరాలను ఈ-ఆఫీస్ ద్వారా అమలు చేసి ఫైళ్లను నిర్వహించాలని సీసీఎల్ఏ కార్యదర్శి గోపి కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ పరిపాలన అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ సీసీఎల్ఏ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏవోలతో ఈ ఫైలింగ్ విధానంపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడు తూ.. ప్రతీ కార్యాలయంలో నిర్వహించే పత్యుత్తరాలను ఈ-ఆఫీసు విధానం అమలు చేయాలన్నారు. ముఖ్యంగా కలెక్టరేట్ ద్వారా తాసిల్దార్ కార్యాలయాలకు సీసీఎల్ఏకు ఇన్వాడ్ అవుట్ వార్డ్ ద్వారా నిర్వహించే భూ సంబంధిత, రెవెన్యూ అధికారుల సర్వీస్ పరమైన పత్యుత్తరాలను తప్పని సరిగా ఈ కార్యాలయం ద్వారానే నిర్వహించాలని ఆయన కలెక్టరేట్ ఏవోలను ఆదేశించారు. నాగర్‌కర్నూల్‌లో నిర్వహిస్తున్న ఈ ఈ ఆఫీస్ ద్వారా అమలు చేస్తున్న విధానంపై ఆయన అధికారులను అభినందించారు. పత్యుత్తరాలను ఈ ఆఫీస్ విధానం ద్వారా పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. నాగర్ కర్నూల్ నుంచి కలెక్టరేట్ ఏవో శ్రీనివా సులు, జిల్లా మేనేజర్ నరేష్, ఎస్ఐసీ మేనేజర్ హర్షత్ తదితరులు పాల్గొన్నారు.



పోలీసు వాహనాలను కండిషన్లో ఉంచుకోవాలి : ఎస్పీ



నారాయణపేటటౌన్: పోలీసు వాహనాలను కండిషన్లో ఉంచుకోవాలని ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్ లోని పరేడ్ గ్రౌండ్లో పోలీసు వాహనాలను పరిశీలించారు. వాహనాల మెయింటెనెన్స్‌పై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వాహనాలు ప్రతిరోజు శుభ్రపరుస్తూ కండిషన్లో ఉంచుకోవాలని అన్నారు. శాంతిభద్రతలను కాపాడడంలో పోలీసులకు వానాల ప్రాధాన్యత ఎంతో అవసరం ఉంటుందన్నారు. పోలీసు వాహనాలను ఎప్పుడు అందుబాటులో కండిషన్‌లో ఉంచుకోవాలని సూచించారు. వాహనాలకు ఎలాంటి రిపేరున్న వెంటనే చేయించాలని ఎంటిఓ కృష్ణయ్యకు సూచించారు. ప్రతిరోజు వాహనాలను శుభ్రపరుస్తు సమయానికి సర్వీసింగ్ చేయాలని అన్నారు. రాత్రి సమయంలో పెట్రో లింగ్ నిర్వహించే పెట్రోలింగ్ వాహనాలను నిరంతరం తిరిగేలా చూడాలన్నారు. వాటికి జీపీఎస్ కనెక్ట్ చేసి ప్రతిరోజు సమయానుకూలంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాయా లేవా అని చెక్ చేయాలని సూచించారు. పోలీస్ వాహన డ్రైవర్లకు వర్క్ షాప్ నిర్వహిస్తూ డ్రైవింగ్, మెకానిజం పై అవగాహన కల్పించాలని డ్రైవ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. డ్యూటీలో ఉన్న డ్రైవర్ నీట్ టర్న్ తో యూనిఫామ్ కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు ,డీఎస్పీకే సత్యనారాయణ , పోలీసు వాహన డ్రైవర్లు పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్‌ని నియమించాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు



ఉండవల్లి : ఎస్సీ,ఎస్టీ కమిషన్కు చైర్మన్‌ని నియమించాలి కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు అన్నారు.గురువారం మనపాడు మండల కేంద్రంలో కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలకు కమిషన్‌కు చైర్మన్ లేకపోవడంతో తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. ఎస్సీ,ఎస్టీ కేసులలో బాధితులకు రావాల్సిన ఎక్స్గ్రేషియా కొంతకాలంగా పెండింగ్లో ఉంచి నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ ఎస్టీ కమిషన్కు చైర్మన్ సభ్యులను నియమించడంలో రాష్ట్రప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తుందన్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో దళిత బంధు పేరుతో ఎస్సీ కార్పొరేషన్ రుణాలను పెండింగ్లో ఉంచారని, రెండో విడత దళిత బంధు నియోజవర్గానికి1500 చొప్పున దళితులను ఎంపిక చేయాలని అన్నారు. సొంతం ఇల్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళితులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను హరిస్తున్న బీజేపీ ప్రభుత్వంపై ప్రతి ఘటించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వెంకట స్వామి ,మాణిక్‌భాష , చిన్న తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఈజీఎస్ పనుల పరిశీలన



మల్దకల్ : ఆయా గ్రామాలలో డీఆర్డీవో ఉమాదేవి గ్రామంలో జరుగుతున్న ఎన్ఆర్ఈజీఎస్ పనులను పరిశీలించారు.గురువారం సద్దలోని పల్లి గ్రామపంచాయతీలో ఇరిగేషన్ ఛానల్ పూడికతీత పనులను పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం.. 27 వరకు స్పెషల్ శానిటేషన్ డ్రైవింగ్ కింద చేపట్టిన శానిటేషన్ పనులను పరిశీలించారు. ఇంకా అక్కడక్కడ శుభ్రం చేయని మురుగు కాలువలను ఈ స్పెషల్ డ్రైవ్ సానిటేషన్ ప్రోగ్రాంలో పూర్తిచేయాలని ఇన్చార్జి డీపీఓ వెంకట్‌రెడ్డి, అక్కడున్న పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. హరితహారంలో భాగంగా పెద్దపల్లి గ్రామపంచాయతీలో మొక్కలకు చుట్టూ పాదులు చేయించడం, ట్రీ గార్డ్స్ సరిచేయించారు.అమరవాయి,బూడిదిపాడు గ్రామాలు గ్రామ పంచా యతీని సందర్శించారు.ఈ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో గ్రామంలోని వైకుంఠ ధామాలకు ఎలక్ట్రిసిటీ, నీటి కనెక్షన్ తప్పనిసరిగా ఇవ్వాలని అన్నారు. వాటికకు అయ్యే ఖర్చును జీపీనిధుల నుంచి ఖర్చు చేయాలని ఆదే శిం చారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జీ. కృష్ణయ్య , ఎంపీఓ ప్రవీణ్ కుమార్‌రెడ్డి, ఏపీవోస్వామి, ఈసీ నాగరాజు, టీఏ అనూష, ఫీల్డ్ అసిస్టెంట్లు, సద్దలోనిపల్లి సర్పంచ్ అశోక్ , అమరవై సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లాలోని పాత ఎంపీడీవో కార్యాలయంలో హౌసింగ్ సొసైటీ నూతన కమిటీనీ గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బంగి వెంకటేష్, ఉపాధ్యక్షులుగా ఆర్. రామన్‌గౌడు, సెక్రటరీగా పురేందర్జీ, సురేందర్ , ట్రెజరర్‌గా ఎస్. అక్బర్‌బాషా, ఎంసీ మెంబర్ రఘునాథ రెడ్డి, కే. వెంకటేష్. ఎం శ్రీనివాసులు, కే. సిరిన్ విహరి, ప్రసాద్‌గౌడ్‌లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తొమ్మిది మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

భానుడి భగభగకు కారు దగ్ధం

ధరూర్ : భానుడి భగభగకు కారు దగ్ధంమైన ఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో రిథి హెూటల్ పక్కహెూటల్‌లోకి వాహనదారుడు భోజనం చేయడానికి వెళ్లాడు. తిరిగి వచ్చి చూసే సరికి భానుడి అధిక ఉష్ణోగ్రత కారణంగా కారు దగ్ధం కావడం పలువుర్ని ఆశ్చర్యానికి గురిచేసింది. అటుగా వెళ్లే వాహనదారులు ప్రయాణికుల విస్మయానికి గురయ్యారు. వాహనదారుడు వాహనం దగ్ధం కావడంతో లక్షల్లో ఆస్థి నష్టం సంభవించినట్లు వాహన యజమాని తెలిపారు.



32వ రోజుకు చేరిన వీవోఏల సమ్మె



ధరూరు : గద్వాల జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల వీవోఏలు నిన్నటి వరకు మండలాలలో సమ్మె నిర్వహించి, గురువారం నుంచి గద్వాల్ మండల మహిళా సమైక్య ముందు సమ్మె నిర్వహించి ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. వివిధ గ్రామాల ఐకెపి వీవోఏలకు ప్రభుత్వం వెంటనే కనీస వేతనం చెల్లించి, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించి, ఉద్యోగ భద్రత, సెర్ప్ నుంచి ఐడీ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి డిమాండ్‌లను నెరవేర్చే వరకు దీక్షలో పాల్గొంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గద్వాల మండ లం తిమ్మప్ప వెంకటరామయ్య , మొలకల మండలం భాష మహేందర్, దేవ సహాయం ,గట్టు మండల సురేష్ , తాయప్ప, కేటి దొడ్డి మండలం జయన్న , మహాదేవుడు , శీను , ధరూర్ మండల్ నారాయణ , ఆంజనేయులు, విజయలక్ష్మి , రేణుక, సౌమ్య , కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి : కలెక్టర్



నారాయణపేటలో..



నారాయణపేటలో..

నారాయణపేట టౌన్/ ధన్వాడ : పేట జిల్లాలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వాలంటీర్ల సహకారంతో నిర్వహిస్తున్న వేసవి వినోదం ఆడుతూ పాడుతూ నేర్చుకుందాం అనే సమ్మర్ క్యాంపులను ప్రాథమిక స్థాయి విద్యార్థులు సద్విగం చేసుకోవాలనికలెక్టర్ శ్రీ హర్ష అన్నారు. గురువారం జాజాపూర్ ప్రాథమిక పాఠశాలలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వాలంటీర్లతో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల్లో పాఠశాలల పట్ల భయం పోగొట్టి మానసిక ఉల్లాసాన్ని, పాఠశాల పట్ల ఆసక్తి కలిగేవిధంగా నేర్చుకోవాలనే తపన పెంచే విధంగా ఆటలు, పాటలు, క్రాఫ్ట్ వంటి వివిధ పాఠ్యప్రణాలతో పాటు కనీస అభ్యాసన సామర్థ్యాలు నేర్చుకునేలాగా వర్క్ సీట్లు రూపొందించాలని అన్నారు. వాటిని విరివిరిగా ఉపయోగించుకోవాలన్నారు. విద్యార్థులను అదనంగా పాల్గొని విధంగా చూడాలని కోరారు. కోవిడ్ అనంతర కాలంలో విద్యార్థులకు పాఠశాల పట్ల సానుకూల వాతారణం పెంపొందించే అవకాశం కల్పించే విధంగా ఈ 'వేసవి వినోదం ఆడుతూ పాడుతూ నేర్చుకుందాం' కార్యక్రమం రూపొందించినట్లు తెలిపారు. శిబిరాల నిర్వహణకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వాలంటీర్లను కలెక్టర్ అభినందించారు. వేసవి వినోదం ఆడుతూ పాడుతూ నేర్చుకుందాం కార్యక్రమంలో భాగంగా 39 విద్యార్థులకు సరిపడేలా స్టేషన్లను కూడా అందించడం జరిగిందని వాటిని విరివిగా వినియో గించాలని కోరారు. అలాగే ధన్వాడ, మందిపల్లి తండా ప్రాథమిక పాఠశాల, సంత బజార్ ధన్వాడ మండలం ప్రాథమిక పాఠశాలలో వేసవి శిబిరాలను సందర్శించారు. జిల్లా వ్యాప్తంగా 126 పాఠశాలల్లో నూట అరవైమంది వాలంటీర్ల ద్వారా నిర్వహించబడుతున్న ఈ సమ్మర్ క్యాంపులో మొదటి రోజు 4229 మంది విద్యార్థులు పాల్గొనడం దానికి సహకరించిన ఉపాధ్యాయులు విద్యార్థులు, వాలంటీర్లను అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ 20 రోజుల్లో రూపొందించిన కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ గోపాల్ నాయక్, ఏఎంఓ విద్యాసాగర్, సర్పంచు, ఎంఈఓ డీవో, ఉపాధ్యాయులు, వాలంటీర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్: విద్యార్థులు సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీష్ , సర్పంచ్‌లు మాలిపటేల్ రవీందర్‌రెడ్డి , నిడుగుర్తి సర్పంచ్ యశోదమ్మ అన్నారు. గురువారం మండలంలోని చిన్నపొర్ల , నిడుగుర్తిలో గ్రామంల్లోని పాఠశాలలో కలెక్టర్ ప్రత్యేక చొరవతో చేపడుతున్న సమ్మర్ క్యాంప్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి సర్పంచ్‌లు మాట్లాడుతూ ఈ సంవత్సరం పాఠశాల సన్నద్ధతలో భాగంగా ప్రభుత్వం ప్రత్యేక వలంటీర్ ల సహకారంతో " సమ్మర్ క్యాంప్" కార్యక్రమం విద్యార్థులకు నిర్వహించడం శుభ పరిణామం అని, ఇందులో విద్యార్థులు ఆడుతూ, పాడు తూ విద్యను అభ్యసించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం 20రోజులు ప్రతి రోజూ ఉదయం 9గంటల నుంచి 11 గంటల వరకు కొనసా గుతుందని పేర్కొన్నారు.విద్యార్థులకు బోధించాల్సిన విషయాలపై వాలం టీర్‌కి ఒక రోజు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. పాఠ్యాంశాలు బోధిస్తునే ఆటలు, పాటలు, కథలు, చిత్ర లేఖనం తదితర అంశాలకు ప్రాధా న్యం ఇచ్చి విద్యార్థులు ఆసక్తి పొందేలా ప్రత్యేక పాఠ్య ప్రణాళికలు రూపొంది ంచినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వలంటర్ రేవతి, ఉపాధ్యాయులు ఆనంద్, పంచాయతీ కార్యదర్శి. వీఆర్ఏ కౌసర్, నిడుగుర్తిలో ప్రధానో పాధ్యాయులు లక్ష్మారెడ్డి, పాఠశాల చైర్మన్లు నర్సింహులు, మక్బూల్ ఖాన్, ఉపాధ్యాయులు వెంకటప్ప, వాలంటీర్ నర్సిములు తదితరులు పాల్గొన్నారు.



ఊట్కూర్‌లో..

నర్వ సొసైటీలో అధికారుల విచారణ



నర్వ : నర్వ సోసైటీలో వరి కొనుగోళ్లలో గోల్ మాల్ అని పత్రికలో ప్రచురితమైన వార్తకు నారాయణపేట జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. దీంతో గురువారం జిల్లా అధికారులు నర్వ సోసైటీ పరిధిలో తనిఖీలు నిర్వహించారు. ఈ విచారణలో జిల్లా అధికారులైన డీసీఓ వీరభద్రయ్య, డీసీసీబీ అధికారి కోదండరాం, సివిల్ సప్లై అధికారి అత్తిరాము తోపాటు ఇంటెలిజెన్స్ అధికారుల బృందం నర్వ సోసైటీలో సాయంత్రం వరకు విచారణ చేపట్టారు. ట్రక్ సీటు నెంబర్లు ఆధారంగానే రైతులు1500 బస్తాల ధాన్యాన్ని విక్రయించినట్లు అదనంగా రికార్డులు చూపించడం జరిగిందని విచారణలో తేలింది. సంబంధిత రైతులను విచారించగా ధాన్యాన్ని ఎక్కువగా విక్రయించినట్లు ఆఫీసు రికార్డుల్లో పొందుపరిచినట్లు అధికారులకు రైతులు సూచించినట్లు సమాచారం. ఈ విచారణలో రైతుల విచారణ, రికార్డుల పరిశీలన అనంతరం సిబ్బంది పొరపాటు జరిగి ఉండవచ్చని నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం. వైస్ చైర్మన్ తో పాటు కొందరు పాలకవర్గ సభ్యులు సిబ్బంది అవినీతికి పాల్పడి ట్రక్కు సీటులలోపొరపాటు జరిగిందని చూయించడం జరుగుతుందని పాలకవర్గ సభ్యులు అధికారులకు విన్నవించినట్లు సమాచారం. విచారణ నివేదికలను కలెక్టర్‌కు నివేదించిన అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటున్నట్లు అధికారుల ద్వారా తెలిసింది.

అర్హులందరికీ గొర్రెలు పంపిణీ చేయాలి

- జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్



ధరూర్ : అర్హులైన ప్రతి ఒక్కరికీ గొర్రెల పంపిణీ చేయాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లుని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోగులాంబ గద్వాల 2017 లో గొర్రెల పంపిణీ పథకం ప్రారంభమైనప్పుడు లబ్ధిదారులు 20 వేలకు పైగా ఉండగా వీరిని ఏ , బీ జాబితాలుగా విభ జించినట్లు పేర్కొన్నారు. మొదటి ఏ జాబితాలో 10800 లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ చేయగా.. రెండో జాబితాలోని కేవలం రెండు వేల మంది పైచిలుకు వారికి మాత్రమే గొర్రెలను పంపిణీ చేసి ఎనిమిది వేల మందికి పైగా ఇప్పటి వరకూ పంపిణీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గొర్రెల పంపిణీ బహిష్కరించిన వారిని సీ జాబితాలో చేర్చారని అన్నారు.2018 నుంచి ఇప్పటిదాకా గొర్రెల పంపిణీ జరగలేదని కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే హడావుడి చేస్తున్నారని ఆరోపించారు. ఈ సారైనా జాబితా బీ , సీలోని దరఖాస్తుదారులతో పాటు కొత్త వారికి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించాలన్నారు. పంపిణీలో అవకతవకలు జరగకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలో నగదు జమ చేయాలని డిమాండ్ చేశారు. సందర్భంగా గతంలో గొర్రెల పంపిణీ పథకం లో భాగంగా స్థానికంగా గ్రామంలో ఉన్నటువంటి నాయకులు ప్రజల దగ్గర నుంచి డీ.డీలు సేకరించి అవకతవకలకు పాల్పడ్డారని అధికారి దృష్టికి తీసుకురాగా ఈసారి మాత్రం ప్రభుత్వం ఎలాంటి డీ.డీలు తీయకుండా లబ్ధిదారుల అకౌంట్లో నగదు చూయించి పంపిణీ చేసేటప్పుడు మాత్రం కలెక్టర్ ఖాతాలోకి నేరుగా జమ చేయాలని అన్నారు.

బీజేపీ ఎంపీని వెంటనే అరెస్టు చేయాలి

- ప్రజాసంఘ నాయకుల డిమాండ్



ధరూర్ : మహిళా రెజ్లర్లపై లైంగిక హింసకు పాల్పడ్డ బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్‌ను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని ప్రజాసంఘ నాయకులు వీవీ నరసింహ, రేపల్లె దేవదాసు , జీకే ఈదన్న, ఏ నర్మదలు డిమాండ్‌చేశారు.గురువారం జోగులంబ గద్వాల జిల్లాలోని ప్రజా సం ఘాల గద్వాల పట్టణం లోని వైఎస్సార్ చౌక్‌లో సీఐటీయూ, ఏఐకేఎంఎస్ , రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా మహిళా సంఘం, ఎస్ఎఫ్ఐ ,డీవై ఎఫ్ఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద గత నెల రోజులుగా చేస్తున్న పోరా టానికి మద్దతుగా బీజేపీ ఎంపీని తక్ష ణమే అరెస్టు చేసి శిక్షించాలని నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా డబ్ల్యూఎఫ్ఐ ఫెడరేషన్ చైర్మన్, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ దేశ ప్రతిష్టను ప్రపంచ దేశాలు నలుమూలలకు విస్తరించేలా కుస్తీ పోటీల్లో పథకాలు సాధించిన వారిపై లైంగిక వేధింపులకు పాల్పడుతూ.. మానసికంగా ఇబ్బందుల గురిచేస్తున్న ఆయనపై చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రధానమంత్రికి విన్నవించిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనతో పాటు సమైఖ్యలో పనిచేస్తున్న అధికారుల వేధింపులు తీవ్రతరమైనట్లు పేర్కొన్నారు. వీటిపై సమగ్ర విచారణ చేపట్టి రక్షణ కల్పించాలని మొరపెట్టుకున్న ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని వాపోయారు. విధిలేని పరిస్థితిలో దేశ రాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర తమకు న్యాయం చేయాలని మల్ల యోధులు పోరాటం చేస్తున్నారన్నారు.కేంద్ర ప్రభుత్వం బేటీ పడావో.. బేటీ బచావో అనే నినాదం ఇస్తుంది కానీ ఈ దేశంలో మహిళలకు ఎక్కడా రక్షణ లేదన్నారు. ప్రజాప్రతినిధులే లైంగిక వేధింపులకు పాల్పడితే దేశంలో సామాన్య మహిళల పరిస్థితి ఏమిటో ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

లేఅవుట్ అనుమతులు పొందొచ్చు



నారాయణపేట టౌన్ : టీఎస్‌బీపాస్ నుంచి లేఅవుట్ అనుమతులు పొందవచ్చని కలెక్టర్ కోయశ్రీ హర్ష అన్నారు. గురువారం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లోని సమావేశ మందిరంలో టీఎస్బీపాస్‌పై అవేర్నెస్ ప్రోగ్రాం తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నారాయణపేట, కోస్గి, మక్తల్ పట్టణాలలో టీఎస్బీపాస్ ద్వారా లేఅట్లు అనుమతులు పొందవచ్చని తెలిపారు. భవన నిర్మాణాలకు లేఅవుట్ కమిటీ ద్వారా ముందస్తు అనుమతులు చేసుకోవాలని అన్నారు. లేఅవుట్ ఉన్న స్థలాలను క్రమబద్ధీకరించాలన్నారు. కొత్తవారు అన్ని విధాల అనుమతులు తీసుకుని లేఔట్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, మున్సిపల్ కమిషనర్లు సునీత, మల్లికార్జున్ ,డీటీలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం

- జెడ్పీటీసీ పద్మ వెంకటేశ్వర్‌రెడ్డి

ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలంలోని జాంపల్లి గ్రామంలో గురువారం పారిశుద్ధ్య డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా ధరూర్ మండల జెడ్పీటీసీ పద్మ వెంకటేశ్వర రెడ్డి గురువారం గ్రామంలో పర్యటి ంచారు.. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ వర్షాకాలానికి ముందే గ్రామాల్లో ఉన్న రోడ్ల గుంతలు పూడ్చివేయుట ,రోడ్డు ప్రక్కన ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి హరితహారం కింద మొక్కలనునాటేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామం సమీపంలోని పెంట కుప్పలు, మట్టి దిబ్బలు తొలగించాలన్నారు. అన్ని గ్రామాలలో డ్రైనేజీ లను శుభ్రపరచుట, బ్లీచింగ్ పౌడర్ వెదజల్లుట అంగన్వాడీ కేంద్రాలు, కార్యాలయాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టుట, సంత జరిగే ప్రాంతాలను నీరు నిలువ లేకుండా పారిశుధ్య పనులు చేపట్టాలని, నీరు నిలువ ఉండే లోతట్టు ప్రదేశాలను పూడ్చి వేయాలని పంచాయతి అధికారులకు జెడ్పీటీసీ సూచించారు..వీరి వెంబడి సర్పంచ్ గణపతి,ఎంపీఓ కృషమోహన్, పంచాయతీ సెక్రటరీ, బీసన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

ధరూరు : ధరూర్: విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని నెట్టెంపాడు గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన సత్యారం రంగన్న (38) మధ్యాహ్నం విద్యుత్ షాక్ కు గురై మృతి చెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

చికిత్స పొందుతూ మహిళ మృతి



ధరూర్ : చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన సంఘటన గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. .మల్లకల్ మండలం మద్దెల బండ గ్రామానికి చెందిన పాపమ్మ (55) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ.. 11 రోజుల క్రితం పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో ఆమె గర్భసంచిలో సమస్య ఉందని వైద్యులు తెలిపారు. దీంతో ఆమె జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేరుకుంది.బుధవారం ఆమెకు గర్భసంచి ఆపరేషన్ చేశారు. గురువారం ఉద యం ఆమె మృతి చెందడంతో కుటుంబ సభ్యులు బోరుమన్నారు. ఈ విష యమై ఆసుపత్రి సూపరింటెండెంట్ కిషోర్‌కుమార్‌ను వివరణ కోరగా.. అంతకుముందే ఆమెకు గర్భసంచిలో ప్రాబ్లం, అస్తమా వంటి సమస్యలు ఉండడంతో విషయాన్ని తెలియజేసి ఆపరేషన్ చేశామన్నారు. సామాజిక మాధ్యమాల్లో ఆపరేషన్ వికటించి మహిళ మృతి అనే సమాచారం వాస్తవం కాదని తెలిపారు.